ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చదువుచున్నారా?
కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువదగిన కథలు,
విశేషాలు ఎన్నో ఉన్నాయి!!
విడువకుండా ప్రతివారము చదవండి.

Regd. No. M. 1118.

సంపుటం 48 సంచిక 170

# ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

గురువారం 21-9-1961 ★★★ THE ANDHRA PATRIKA · MADRAS 6 పుటలు 7 నయాపైసలు

లలిత కోకిల
అగరుపత్తులు
వాడండి
ఎల్లప్పుడు వాడుటకు అనువైనవని పేరుగాంచినవి
ఎన్.కె.సుబ్బయ్యచెట్టి & సన్స్,
బెంగుళూరు-2.

30/402

# హామర్షెల్డ్ స్మృతిపట్ల సమితి శాంతి కృషి స్తబ్ధంకాకుండా చూడాలి

## సర్వప్రతినిధి సమావేశంలో భారతప్రతినిధి మీనన్ హెచ్చరిక

## కీర్తిశేషునికి రష్యాసహా దేశదేశాల జోహార్లు: నోబెల్ శాంతి బహుమతి: పలువురి సూచన

ఐక్యరాజ్యసమితి, (న్యూయార్క్), సెప్టెంబరు 21:

ఇటీవల విమాన ప్రమాదంలో దుర్మరణం చెందిన ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి హామర్ షెల్డ్‌కు నోబెల్ శాంతి బహుమానం ప్రకటించాలని, సమితి ప్రధాన కార్యాలయంలోనే ఆయన భౌతికకాయాన్ని ఖననం చెయ్యాలని నిన్న నిక్కడ ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభలో వివిధ దేశాల ప్రతినిధులు హామర్ షెల్డ్‌కు జోహార్లు అర్పించిన సందర్భంలో సూచించారు.

సంతాపప్రకటనలో సోవియెట్ రష్యాకూడా పాలొన్నది.

శ్రీ వాలెరియన్ జోరిన్ (సోవియట్ రష్యా) ప్రసంగిస్తూ కాంగో ప్రజానీకంపై బలప్రయోగాలకు ప్రాబల్యం మరికొన్ని త్యాగాలకు దారితీసిందన్నారు.

శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రసంగిస్తూ ఐక్యరాజ్యసమితికి హామర్ షెల్డ్ చేసిన గణనీయమైన, అమోఘమైన సేవను ప్రస్తుతించారు. ఆయన మృతి తన ఒక రక్షకుణ్ణి కోల్పోయినట్లు అఖిల ప్రపంచానికీ విషాదకారకమని వక్కాణించారు. హామర్ షెల్డ్ అప్రమయంవల్ల ఏర్పడిన పరిస్థితి సమితికి అగ్నిపరీక్షవంటిదన్నారు.

పాకిస్తాన్ ప్రతినిధి శ్రీ ఖ్వాజా ఎస్. హసన్ ప్రసంగిస్తూ శాంతి కృషిలోను, విధి నిర్వహణలోను ఆయన ఆదర్శప్రాయుడన్నారు.

సామ్యవాద రాజ్యాల తిరస్కారాన్ని శ్రీ మినీచిక్ మాట్లాడుతూ హామర్ షెల్డ్ చిత్తశుద్ధిని ఎవ్వరూ శంకించలేరన్నారు. సమితిని మరింత శక్తివంతమైన సంస్థగా పునర్నిర్మించవలసిన ఆవశ్యకత ఎంతైనా కలదన్నారు.

నోబెల్ శాంతి బహుమానానికి శ్రీ హామర్ షెల్డ్ అర్హులని బర్మా ప్రతినిధి శ్రీ థాంట్ చెప్పగా సమితి ప్రధాన కార్యాలయంవద్ద హామర్ షెల్డ్‌ను ఖననం చెయ్యడం సముచితమని అమెరికా ప్రతినిధి శ్రీ స్టీవెన్సన్ పేర్కొన్నారు.

సెప్టెంబర్ 29 న లేదీన స్టాక్‌హోమ్‌లో హామర్ షెల్డ్‌కు అంత్యక్రియలు జరుగగలవని స్వీడిష్ రాజధానిలో ప్రకటన వెలువడింది.

### స్లిమ్ వైఖరి

ఐక్యరాజ్యసమితి కొత్త అధ్యక్షుడు శ్రీ మోంగోస్లిమ్ గతరాత్రి ఒక ప్రకటనిస్తూ హామర్ షెల్డ్ మృతివల్ల సమితి కార్యనిర్వహణలో ఆత్యవసర సమస్యలు ఏర్పడినవన్నారు. తానే తాత్కాలిక కార్యక్రమ సమన్వయాధికారిగా పనిచెయ్యనున్నదీ లేనిది శ్రీ స్లిమ్ తెల్పలేదు.

### స్వీడిష్‌పౌరుల బహిష్కారం

మాజీ ఫ్రెంచి కాంగో ప్రభుత్వధోరణి

బ్రాజ్ విల్లీ, సెప్టెంబర్ 20: కటాంగాలోని సమితి సైన్యాలనుంచి స్వీడన్ తన పటాలాలను ఉపసంహరించకపోతే, తమదేశంలోని స్వీడిష్ పౌరులందరినీ వెళ్ళగొడతామని కాంగో రిపబ్లిక్ (మాజీ ఫ్రెంచి కాంగో) అధ్యక్షుడు నిశ్చయించుకున్నారట.

స్వీడిష్ ఎంబాసీకల్ మిషన్ అధ్యక్షుడు ఈ విషయం ధృవపరిచారు.




## సర్వప్రతినిధిసభ అధ్యక్షుడుగా టునీసియా ప్రతినిధి ఎన్నిక

### మొదటిసారిగా ఆఫ్రికన్‌కు స్థానం

సమితికార్యాలయం (న్యూయార్క్), సెప్టెంబరు 20:

సమితి సర్వప్రతినిధిసభ నేడు టునీసియా ప్రతినిధి శ్రీ ఎమ్. మోంగిస్లిమ్‌ను అధ్యక్షునిగా ఎన్నుకొన్నది. ఈ పదవికి ఒక ఆఫ్రికన్ పౌరుడు ఎన్నికవడం ఇదే మొదటి పర్యాయం.

ఆఫ్రికా ఖండంలో అనేకచోట్ల అనుసరిస్తున్న భయంకరమయిన వర్ణవిద్వేషవిధానాన్ని ఖండిస్తూ, ఆఫ్రికా అంతటికి వెంటనే వలసరాజ్యపు సంకెళ్ళనుంచి విమోచన కలిగించాలని సర్వప్రతినిధిసభ నూతన ఆఫ్రికన్ అధ్యక్షుడు శ్రీ స్లిమ్ ఉద్ఘాటించారు.

అధ్యక్షుని ఎన్నికకు జరిగిన రహస్య వోటింగ్ మొత్తం 99 సభ్యదేశాలకు 97 మాత్రం పాల్గొన్నాయి. ఒక వోటు మాత్రం శ్రీ స్లిమ్‌కు వ్యతిరేకంగా పడింది. అది ఫ్రాన్సుదిగా భావిస్తున్నారు.

వోటింగ్ ప్రారంభమయేవరకూ అధ్యక్షుపదవికి నిలబడిన మరో అభ్యర్థి ఇండోనీషియా ప్రతినిధి డా॥ అవి శాస్త్రోమిడ్జోజో ఆసియా ఆఫ్రికా దేశాల మధ్య సామరస్య సంబంధాలు మరింత దృఢతరం కావడానికి తమ అభ్యర్థిత్వాన్ని తాము ఉపసంహరించుకొంటున్నారని ప్రకటించారు.

### హామరెల్డుకు సూతన అధ్యక్షుని శ్రద్ధాంజలి

శ్రీ స్లిమ్ అధ్యక్షస్థానాన్ని అలంకరిస్తూ॥ శ్రీ॥ హామర్షెల్డుకు శ్రద్ధాంజలి ఘటించారు. విధి నిర్వహణలో అసువులు బాసిన మహామహుడని, ఆయన చూపిన బాట ప్రపంచ సేవకు పురిగొల్పుతుందని చెప్పారు.

ప్రపంచంలో నేడు కాంగో మొదలైన అనేకక్లిష్టసమస్యలుతలెత్తాయని అయితే నిష్కరంతులయిన వ్యక్తుల కృషితో పరిష్కరింపబడని సమస్య అంటూ ఉండదని శ్రీ స్లిమ్ అన్నారు.

వర్ణవిద్వేష విధానాన్ని నిశితంగా విమర్శిస్తూ దక్షిణాఫ్రికా ప్రజలు తమ దేశంలో పూర్తి హక్కులను పొందాలని చెప్పారు. ప్రపంచంలో నానాటికీ అధికతీవ్రమౌతున్న ఆగ్వజ్వాలలను అరికట్టడమే నేడు సర్వప్రతినిధిసభముందు వున్న ముఖ్య సమస్య అని. అది అంత సులభమయిన కార్యం కాదని, అయితే సభ్యులందరి సహకారంతోను, కార్యదర్శిగుండెలి సహాయంతోను, ఐక్యరాజ్యసమితిఈ జటిల సమస్యలను విజయవంతంగాపరిష్కరించగలరని శ్రీ స్లిమ్ఉద్ఘాటించారు.

7 సంవత్సరాలు ప్రపంచానికి అవిరళ సేవచేసిన శ్రీ॥ శ్రీ॥ హామర్ షెల్డ్ స్థానం ప్రక్కనే తాను అధిష్ఠించడం వల్ల తన భావాలను సరిగా వ్యక్తం చేయలేక పోతున్నానన్నారు. హామర్ షెల్డ్ చూపిన మార్గాన్ని అనుసరించిన ప్రతివారికి అంతర్జాతీయ జటిల సమస్యలకు దారి కనపడుతుందనిఅన్నారు.సర్వప్రతినిధిసభ హామర్ షెల్డ్ మృతివల్ల కలిగిన విషాదంనుంచి యింకా తేరుకోలేదని శ్రీ స్లిమ్ చెప్పారు.

ఆఫ్రికా జాతీయులు ఈ పదవికి ఎన్నిక కావడం ఇదే మొదటి పర్యాయమని, అంతర్జాతీయ రంగంలోనిఆఫ్రికా ప్రవేశించడమే ఈ ఎన్నికకు ముఖ్య కారణమని చెప్పారు.

టునీసియాతో విభేదాలు కలిగిన ఇజ్రేల్ ప్రతినిధివర్గం కొన్ని కారణాంతరాలవల్ల హాజరు కాలేదు. అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ డీన్ రస్క్, సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీ గ్రోమికోలుకూడా నేటి సమావేశానికి హాజరుకాలేదు.

తాత్కాలిక అధ్యక్షుడు శ్రీబోలండ్ నూతన అధ్యక్షుని ఎన్నిక ప్రకటించగానే సభవారు తరువాత అర్హతల నిర్ణయ సంఘాన్ని ఎన్నుకున్నారు. ఏడు కార్యవర్గ మండలుల అధ్యక్షులను 13 మంది ఉపాధ్యక్షులను కూడా ఎన్నుకున్నారు.

9 మంది సభ్యులుకల అర్హతల నిర్ణయసంఘంలో కమ్యూనిస్టు రాజ్యాలలో సోవియట్ యూనియన్ మాత్రమే సభ్యురాలుగా ఎన్నికయింది. ఏడు కార్యవర్గ మండలుల అధ్యక్షులలో లైబీరియా ప్రతినిధి కుమారి ఎగ్రీ బూక్స్ ఎన్నికయింది, ఈ మెయే ఈ అధ్యక్షపదవికి ఎన్నికయిన మొదటి స్త్రీ. ఆఫ్రికన్, ప్రధాన రాజకీయ సంఘాధ్యక్షుడుగా అర్జెంటైనా ప్రతినిధి డా॥ మేరియో అమాడియో ఎన్నికయ్యారు. ఈ సంఘం రాజకీయ వ్యవహారాలను పరిశీలిస్తుంది.

తక్కిన అధ్యక్షస్థానాలకు ఎన్నికయినవారు:- ప్రత్యేక రాజకీయ సంఘం: శ్రీ యోర్డాన్ బోచారోవ్ (బల్గేరియా); ఆర్థిక సంఘం: డా॥ బాస్కో లాంజా డి జేలా (ఇటలీ); సాంఘిక సంఘం: శ్రీ కాల్వాడార్ లూచేజ్, (పిలిప్పైన్స్), బడ్జెటరీసంఘం శ్రీ హెగార్డ్ లాసర్గ్ (డెన్మార్క్) న్యాయసంఘం: డా॥ సెసారీ క్వింటెరో (పెనామా).

సర్వప్రతినిధిసభ ఉపాధ్యక్ష పదవికి ఎన్నికయిన దేశాలు:- కోస్టారికా (88 వోటిచ్చాట్లు), గ్రీస్ (88 వోట్లు), సైగర్ (87), సైప్రస్ (86), ఘనా (86), అమెరికా (86), బ్రిటన్ (84), నెదర్లాండ్స్ (84), సోవియెట్ యూనియన్ (83), ఫ్రాన్సు (82 జెకోస్లవేకియా (81) మెక్సికో (80), పుమింగ్‌టాంగ్ చైనా (60).

సర్వప్రతినిధి సభ సమావేశం గురువారంనాటికి వాయిదాపడింది.

## హైదరాబాదు వద్ద భారీ విద్యుత్ ఫ్యాక్టరీ

### కేంద్రమంత్రి షా ప్రకటన

దేశంలో మరో ఆరు భారీపరిశ్రమలకు స్థలాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20:

మూడవ ప్రణాళికాకాలంలో ప్రభుత్వరంగంలో నెలకొల్పదలచిన ప్రధానమైన ఏడు భారీపారిశ్రామిక ప్రాజెక్టులనుగురించి నేడొక ప్రకటన జరిగింది.

రు 125 కోట్లు ఖర్చుకాగల ఈ ప్రాజెక్టులలో హైద్రాబాదుకు 6 మైళ్ళ దూరంలో రామచంద్రపురంవద్ద స్థాపించనున్న భారీవిద్యుత్ పరికరాల కర్మాగారంగూడా ఉంది. జెకోస్లవేకియా సహాయ సహకారాలతో యిది ఏర్పాటవుతున్నది. పరిశ్రమలను వివిధప్రాంతాలమధ్య పంపిణీచేయాలంటూ పార్లమెంటులో తరుచుగా జరుగుతున్న ప్రతిపాదనలను సఫలం చేయడంలో యిది ప్రధాన చర్యగా భావింపబడుతున్నది.

బహుళాండమైన యీ ప్రాజెక్టుల స్థాపనవల్ల పారిశ్రామికంగా వెనుకబడి ఉన్న ఆంధ్ర, కేరళ, మద్రాసు, పంజాబు, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ లాంటి రాష్ట్రాలకు ప్రయోజనం కలుగుతుంది. ఈ భారీ ప్రాజెక్టులమూలంగా భారీవిద్యుత్ సామగ్రి, భారీ బాయిలర్లు, సున్నితపు పనిముట్లు, యంత్రపరికరాలు, భారీప్లేట్లు, పాత్రసామాన్ల కర్మాగారాలు-స్వయంజనితమై-యితరుల సహాయంలేకుండా స్వంత సత్తామీద ఆధారపడగల ఆర్థికవ్యవస్థకు పునాదులు పడతాయి. ప్రతిభారీ ప్రాజెక్టుతోను, భారతి ఇంజనీర్లకు శిక్షణయిచ్చే ఒక సమానాంతరీ సంస్థనుగూడా (డిజైనింగ్ ఇన్‌స్టిట్యూట్) ఏర్పాటుచేస్తారు.

ఈ ప్రకటన అసలు పార్లమెంటు వర్షాకాలపు సమావేశ ప్రారంభంలోనే జరుగవలసి ఉండికాని, అప్పటికి కేరళ, రాజస్థాన్‌లకు ఏ ప్రాజెక్టులు గూడా కేటాయించ నందువల్ల నిలిపివేయవలసి వచ్చింది. ఈ రెండురాష్ట్రాలను సంతుష్టిపరచటంకోసం, సున్నితపు పనిముట్ల కర్మాగారాలను రెండింటిని ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొదట్లో ఒక్క భ్యాకరీని మాత్రమే నెలకొల్పాలని అనుకున్నారు.

రు 8 కోట్లు ఖర్చుకాగల యీసున్నితపు పనిముట్ల ప్రాజెక్టు నురాజస్థాన్‌లో కోట అనేచోట స్థాపిస్తారు. దీనికి సోవియట్ యూనియన్ సహాయం చేస్తుంది. అంతే వ్యయంతో యిలాంటి యింకో సున్నితపు పనిముట్ల ఫ్యాక్టరీని కేరళలో నిర్మిస్తారు. ఈ ఫ్యాక్టరీ స్థాపనలోగూడా సోవియట్ యూనియనే భారతదేశానికిసహాయపడుతుంది.

ఈ పనిముట్ల ప్రాజెక్టులు రెండూ గూడా ప్రపంచంలోని యీ రకమైన బృహత్తర కర్మాగారాలతో దీటుగా ఉంటాయి. ఇవి అత్యంత ఆధునిక మైన బహు సున్నితపు పనిముట్లను అనేకరకాల్లో తయారుచేస్తాయి.

రు 30 కోట్లు ఖర్చుతో సోవియట్ సహాయంతో ఉత్తరప్రదేశ్‌లోని రాణీపూర్ వద్ద ఒక భారీ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టును, సుమారు రు 25 రు 30 కోట్ల వ్యయంతో ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాదుకు ఆరుమైళ్ళదూరంలో వున్న రామచంద్రపురంవద్ద మరో భారీవిద్యుత్ పరికరాల కర్మాగారాన్ని నెలకొల్పుతారు. రామచంద్రపురంఫ్యాక్టరీ నిర్మాణానికి జెకోస్లవేకియా సహాయం చేస్తుంది

మద్రాసు రాష్ట్రంలోని తిరుచిరాపల్లివద్ద జెకోస్లవేకియా సహాయంతో భారీ ప్రెషర్ బాయిలర్ల కర్మాగారం ఒకదానిని నిర్మిస్తారు. దీనికి 15-20 కోట్ల దాకా ఖర్చవుతుంది.

బ్రిటిషు సహాయంతో మహారాష్ట్రలోని వార్ధావద్ద భారీప్లేట్లు పాత్రసామగ్రుల ఫ్యాక్టరీ ఒకటి ఏర్పాటవుతుంది. దీనికి రు 16 కోట్లు అంచనా వేశారు.

యంత్రపరికరాల ఫ్యాక్టరీని పంజాబుకు కేటాయించారు. ఇది కోల్కాతావద్ద గల పింజోరీలో నెలకొంటుంది.

ఈ ప్రాజెక్టుల సాధనపై పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్‌షా నేడొక ప్రకటనచేస్తూ, యీపరిశ్రమల ఏర్పాటును గురించి దర్యాప్తు జరిపిన అయా సాంకేతికసంఘాల సిఫార్సులన్నిటినీ ప్రభుత్వము ఆమోదించిందన్నారు.

సున్నితపు పనిముట్ల ఫ్యాక్టరీలు రెండు, భారీప్లేట్లు పాత్రసామగ్రుల కర్మాగారము, యంత్రపరికరాల ఫ్యాక్టరీలు మూడవ ప్రణాళిక మూడవ సంవత్సరాంతానికి పూర్తి అవుతాయనీ పోతే భారీ విద్యుత్ ప్రాజెక్టులు రెండు, బాయిలర్ల కర్మాగారంమాత్రం మూడవ ప్రణాళిక అరుగుకు తియారవుతాయని మంత్రి వెల్లడించారు.

### రామచంద్రపురం ఫ్యాక్టరీ

ఆంధ్రప్రదేశ్‌లో రామచంద్రపురంవద్ద నెలకొల్పనున్న రెండవ భారీవిద్యుత్ సామగ్రికర్మాగారానికి జెకోస్లావేకియా దీర్ఘకాలిక ఋణాన్ని సమకూరుస్తుంది. దీనికి కావలసిన సాంకేతికమైన సహాయసహకారాలుగూడా ఆదేశంనుంచే లభిస్తాయి. రామచంద్రపురం ఫ్యాక్టరీ ప్రీస్టీజర్ జెనరేటర్లు, ఆల్టర్నేటర్లు, జెనరేటర్లు తదితర భారీవిద్యుత్ సామగ్రినితియారుచేస్తుంది. భారీ విద్యుత్ పరికరాలసంస్థ (హెవీ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్) అజమాయిషీలో యీ ప్రాజెక్టు పనిచేస్తుంది. భోపాల్ వద్ద బ్రిటిష్ సహాయ సహకారాలతో నిర్మింపబడిన తొలి భారీ విద్యుత్ పరికరాల ప్రాజెక్టును యీ సంస్థే నిర్వహిస్తున్నది.

## అభ్యర్థుల్ని సిఫారసుచేయడానికి తెలంగాణ కాంగ్రెస్ నిరాకరణ

### సమాచారం అందివ్వలేదని ఆరోపణ: అన్ని వివరాలు ఇచ్చామని పి. సి. వర్గాల జవాబు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 21: తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు కార్యవర్గము శ్రీ మీగ్ అహమ్మదలీ ఖాన్ అధ్యక్షతను మూడురోజులపాటు సమావేశాలు జరిపి కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయములో తాము సిఫార్సు చేయడానికి తెలిసిన్న వివరాలు లేవనే కారణముతో నిరవధికముగా వాయిదా పడింది. తాము కోరిన కాగితాలు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు ఇవ్వలేదని ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ మిరీ అహమ్మద్ అలీఖాన్ చెప్పినట్లు దానిపై ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి, మరికొందరు సభ్యులు అది తమ మర్యాదకు భంగకరమని అన్నట్లు చెబుతున్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని సన్నిహిత వర్గాలలో విచారించగా ఉపాధ్యక్షులు ప్రదేశ్ కాంగ్రెసు ధ్యక్షుల వద్దకు వచ్చినప్పుడు దరఖాస్తువార్ల వివరాలు ఇప్పుడిప్పుడే క్రోడీకరించ బడుతున్నాయనీ ఉపాధ్యక్షులు అక్కడ వుండి కావలసిన కాగితాలు తీసుకొని వెళ్ళి తగినవన్నీ తీసుకొని వెళ్ల వచ్చునని ఎ అభ్యర్థికి ఎన్ని ఓట్లు వచ్చినవో, ఏ జిల్లా కాంగ్రెసు ఏమి సిఫార్సులు చేసినవో ఆ వివరాలు సరఫరా చేయబడిన వని చెపుతున్నారు. అయితే అయా వ్యక్తులనుగూర్చి ప్రదేశ్ ఎన్నికల సంఘం నిర్ణయించిన పరిశీలకులు తెలిపిన అభిప్రాయాలు ఎన్నికల సంఘం చూడకుండా ప్రాంతీయ సంఘమునకు ఇవ్వడము సమంజసముగాదని తెలుపబడినదని సిఫార్సు చేయడానికి అవసరమైన వివరాలు ఇవ్వబడినవని చెబుతున్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు ఉపాధ్యక్షులకు వీలైనంత సమాచారముఇవ్వడానికి సంసిద్ధముగా వున్నామని చెప్పినప్పుడు, సమాచారము ఇచ్చినప్పుడు ఉపాధ్యక్షులు అసలు అభ్యర్థులు దర్శనమే ఇవ్వలేదని, కాగితాలేమీ ఇవ్వనన్నారని కొందరు ప్రచారానికి పూనుకోవడము శోచనీయమని ప్రదేశ్ కాంగ్రెసు అధికారి ఒకరు చెప్పారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మల్లిపూడి పట్టాభిరాజు, మంత్రులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నిన్న గుంటూరు జిల్లా, కృష్ణా, నెల్లూరు, కడపజిల్లాల దరఖాస్తులు గూర్చి కొంతి సమాలోచన జరిపినట్లు తెలుస్తున్నది. ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం నియమించిన పరిశీలకులు ఎగుట సాక్ష్యనేకరణలో అధిక సంఖ్యాకఓటర్లు రాకపోతే సర్వసాధారణముగా వారిచేతను సిఫార్సు చేయరాదనే పుద్దేశ్యములో ప్రదేశ్ కాంగ్రెసు నాయకులుపున్నట్లు అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది. ఈ సూత్రములు తు. చ. తప్పకుండా అమలుచేస్తే శాసనసభలో కొందరు ప్రధానమైనవారికి కాంగ్రెసు అభ్యర్థిత్వము లభించక పోవచ్చు.

అయాజిల్లాగూర్చి నాయకులు ఇష్టాగోష్ఠి చర్చలు జరుపుతున్న ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మంతెన వెంకటాజుతో గుంటూరుజిల్లాలో పెట్టవలసిన అభ్యర్థులనుగూర్చి సమాలోచనలు చేస్తున్నారు. అదేవిధముగా శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు పశ్చిమ గోదావరి జిల్లాగూర్చి సమాలోచనలు చేస్తున్నారు. 25 వ తేదీ లోపల నాయకత్రయం తమ ప్రాథమిక పరిశీలనా నివేదికనుతియారుచేస్తారు. 25 నుంచి ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం పరిశీలన ప్రారంభిస్తుంది.

## కటాంగాలో యుద్ధం తాత్కాలికంగా విరమణ

### సమితికి షోంబేకు ఒప్పందం

ఎవడోలా (ఉత్తర రొడీషియా), సెప్టెంబర్ 20:

కటంగా, ఐక్యరాజ్యసమితీ నేడు తాత్కాలిక యుద్ధవిరమణ ఒప్పందంపైన సంతకాలు చేశాయి. ఈ రాత్రి 12.1 కి ఈ ఒప్పందం అమలులోకి రావాలని ఉభయులూ ఒప్పుకొన్నారు.

కటంగా అధ్యక్షుడు షోంబే ప్రతికాంగోస్థితిలో ఒప్పందపు షరతులను ఇట్లావివరించారు; సైన్యాల కదలికలూ, ఆయుధసామగ్రి రవాణాలూ పూర్తిగా నిలిచిపోవాలి. రెండుపక్షాలూ ఖైదీలుగా పట్టుకున్నవారిని పరస్పరం వదులుకోవాలి. ఈ షరతులను అమలుజరిపేందుకు పూర్తి అధికారాలతో రెండుపక్షాలకూ చెందిన బలగురుపక్షులు వుండే ఒక సంఘాన్ని ఏర్పాటుచేయాలి. ఈ సంఘం ఏర్పడ్డ, కటాంగానుంచి సమితిసేనల ఉపసంహరానికి ఏర్పాటుచేసేలోగా ఆ సేనలన్నీ వెంటనే వాటి సెలవులకు వెళ్ళిపోవాలి.

ఈ ఒప్పందంపై తాము, సమితి తరఫున సుహమ్మద్ భీయారీ సంతకాలుచేసినట్లున్నూ, చివరిమరతు విషయంలో న్యూయార్కులోని సమితి అధికారులతో సంప్రతించవలసి ఉన్నదని శ్రీ భీయారీ తెలిపినట్లున్నూ శ్రీ షోంబే చెప్పారు.

### షోంబే మొండిపట్టు

కటంగా స్వాతంత్ర్యం విషయంలో రాజీ అనేదిలేదనీ, సమితి సైన్యవాటికి తాము ఒప్పుకొనేదిలేదనీ, సమితిసేనలు ఎలిజబెత్‌విల్లీనుంచి నిష్క్రమించవలెననీ శ్రీ షోంబే మొండిపట్టు పట్టినందున ఉభయుల మధ్యా సంభాషణలు మొండిపడిపోయినట్లు ఇంతకు ముందు వార్తలు వచ్చాయి.

వీరి సంభాషణలు నిన్న 5 గంటలసేపు జరిగినమీదట, నేటి వుదయం మళ్ళీ ప్రారంభమైనాయి. 12 గంటల వరకూ ఈ సమావేశం ముగిసింది. అదరిమిలాను శ్రీ భీయారీ పత్రికలవారితో ప్రసంగిస్తూ, అప్పటివరకూ యుద్ధవిరమణ ఒప్పందానికి దగ్గరపడటం కొంత దూరంకావటంగానీ జరగలేదన్నారు.

ఈ మార్పుకు పొరాటం జరిగిపోవాలనేదే స్వర్గీయుడైన హామర్ షెల్డు అభిమతమనీ అందుకోసమే తాము ప్రయత్నిస్తున్నామనీకూడా ఆయనఅన్నారు.

### హామర్ షెల్డ్ స్మృతికి చిహ్నంగా 'యుద్ధవిరమణ'

శ్రీ హామర్ షెల్డ్‌పట్ల గౌరవానికీ, ఆయన స్మృతికీ చిహ్నంగా తాము యుద్ధవిరమణకు ఒప్పుకోతలిచినటు శ్రీ షోంబే అన్నారని తెలిసింది. యుద్ధవిరమణను కటంగా రేడియో ద్వారా ప్రకటిస్తామనీ, సమితి రేడియో ద్వారా అపని చేయమని కూడా ఆయన అన్నారట.

## నిరాయుధీకరణ చర్చలకు 8 రకాల సూత్రాలు

### అమెరికా, రష్యాల సమక్షి ప్రతిపాదన

న్యూయార్కు, సెప్టెంబరు 21:

నిరాయుధీకరణసమస్యపై మున్ముందు సంప్రతింపులు జరిపేందుకు ఆధారం కాదగిన సూత్రాలపై అమెరికా, సోవియెట్ రష్యాలు నిన్న ఏకాభిప్రాయానికి వచ్చి సంయుక్త ప్రకటన చేసినవి. అయితే సంప్రతింపులసంఘ సభ్యత్వంపై ఆ అగ్రరాజ్యద్వయానికి ఏకాభిప్రాయం పొసగలేదు.

చర్చ సూత్రాలపై కుదిరిన ఏకాభిప్రాయంతో పోల్చిచూస్తే ఆపరిష్కృతి అంశం చాలా అప్రధానమైనదని అమెరికా భావిస్తున్నది.

సంప్రతింపుల సంఘంలో తైర్రాజ్య ప్రాతినిధ్యం వుండాలని సోవియెట్ రష్యా పట్టుబట్టుతున్నది. అంతకతిన పద్ధతికాక, భౌగోళిక ప్రాతిపదికపై ప్రాతినిధ్యం వుండాలని పాశ్చాత్య రాజ్యాలు వాదిస్తున్నవి. ఈ రెండు వాదనలమధ్య పొత్తుకుగుర్చు ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధిసభ ప్రయత్నించగలదనుకొంటున్నారు.

## కావలెను

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్ర పత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్ వెండర్లు కావలెను.

| ఊరు. | జిల్లా. |
|---|---|
| యాడికి | అనంతపురం |
| విడిదవోలు | పశ్చిమ గోదావరి |

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

## ఏజెంట్లు కావలెను

మా అద్భుతమైన ఫోటో ఆఫ్ సెట్ & పైన్ కలర్ బొమ్మల క్యాలెండర్లకు అగ్రస్థానం పొందుటకై అనుభవపరులైన ఏజెంట్లనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

NATHAN & COMPANY,
Tiruchirapalli-8.

## తాడిపత్రి మునిసిపాలిటీ

తాడిపత్రి మ్యునిసిపాలిటీలోని సిబ్బందికి కుట్టబడిన కాకీ దుస్తులు, టోపీలు వగైరా సప్లయి చేయుటకు గాను టెండరు నిబంధనలకు లోబడి యీ క్రింది వారిచే 23-9-61 తేదీ వరకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. టెండరు ఫారము రూ. 0-50 న.పై మ్యునిసిపల్ ఆఫీసులో చెల్లించి పొందవలెను.

(సం) యు. వి. సుబ్బారావు,
కమీషనర్.

## రెల్లూరు మునిసిపాలిటీ

### పాత ట్రాక్టరు వేలము

నెల్లూరు మ్యునిసిపాలిటీకి చెందిన రెండు సిలండరు ట్రాక్టరు APN 434, 28-9-61 ఉదయము 8-30 గంటలకు మ్యునిసిపల్ ఆఫీసులో బహిరంగ వేలము వేయబడును. వేలంలో పాల్గొనవలచువారు 28-9-61 తేదీనగాని లేక దానికి ముందుగానగాని రూ 100 డిపాజిట్టు చేయవలెను. ఇతర వివరములను ఆఫీసు పనిచేయు కాలములో మ్యునిసిపల్ ఆఫీసువద్ద తెలిసికొనవచ్చును.

టి. తమలవిష్ణు,
కమీషనరు.

## లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, మద్రాసు-1.

### ప్రకటన

మద్రాసు, సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటి వారిచే శ్రీ ఎస్. వెంకటసుబ్బయ్య, C/o శ్రీ ఎ. వి. రమణయ్య, ఎం.ఎ., డి. నెం. 1/180, III రోడ్డు, అనంతపూరు, వారికి జారీ చేసిన నెం. 94527047 పాలిసి కనబడక పోయినందున యీ నోటీసు వేసినందుకు ఒక నెలకాలంలోగా ఎట్టి ఆక్షేపణలు మాకు అందనియెడల డూప్లికేటు పాలిసీ జారీ చేయబడునని ఇందువెంట నోటీసు యివ్వడమైనది.

మద్రాసు 21-9-61 } శె. ఎస్. రామమూర్తి, డిప్యూటి జోనల్ మేనేజరు.

## అడవి అమ్మకపు నోటీసు

ఒరిస్సా గెజెట్ (పేజి 1077లో) 1961 సెప్టెంబరు 8 వ తేదీన ప్రకటించిన విధముగా జైపూరు డివిజనుకు చెందిన కలప, వెదురు & మైనరు అడవి సామగ్రులు 1961-62 సం॥ లకు డివిజనల్ ఫారెస్టు ఆఫీసు, జైపూరులో 1961 సెప్టెంబరు 25, 26 & 27 తేదీలలో ప్రతిదినము మధ్యాహ్నము 12 గంటలు మొదలు బహిరంగ వేలము ప్రారంభమగును.

వేలములో పాల్గొనదలచువారు అమ్మకమునకు పూర్వము కూపులను పరిశీలించుకొని, వేలములో పాల్గొనుటకు తోడుగు కావలెను. కంపెనీల తరపున వేలములో పాల్గొనువారు సొల్వెన్సీ సర్టిఫికేటు & పవర్ ఆఫ్ అటార్నీను చూపించవలయును.

జి. జి. దాస్,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు
జైపూరు డివిజను, జైపూరు,
11-9-61, కోరపుట్ జిల్లా (ఒరిస్సా)

## అణ్వస్త్ర పరీక్షల వ్యతిరేక తీర్మానం

### ప్రముఖ రష్యన్ రచయితల మద్దతు

లండన్, సెప్టెంబరు 18: గత వారాంతంలో ఇక్కడ జరిగిన అంతర్జాతీయ శాంతి మహాసభలో ఆమోదించబడిన "అణ్వస్త్రపరీక్షల వ్యతిరేక" తీర్మానాన్ని ప్రముఖ రష్యన్ రచయితలు ఇల్యా ఎహ్రెన్‌బర్గ్, అలెగ్జాండర్ కోర్నీచుక్ బలపరచడం ప్రతినిధులకు ఆశ్చర్యం కలిగించింది. రష్యా ముందుగా అణ్వస్త్ర పరీక్షలను పునః ప్రారంభించిన సంగతి తెలిసినదే.

తీర్మానంలో ఈ పరీక్షల పునః ప్రారంభాన్ని, నిరసించారు. యుద్ధానికి, అణ్వస్త్రాలకు, ఆ అస్త్రాల పరీక్షకు, వ్యతిరేకతి ప్రకటించారు.

## కారు అమ్మకము

1949 మోడలు ఫోర్డు కారు. 4 కొత్త టైర్లతో. రనింగ్ కండిషన్లో. అమ్మకమునకు సిద్ధముగా ఉన్నది. వలయువారు యీ క్రింద వారిని కలుసుకోవచ్చును. తన్నీరు లక్ష్మీనారాయణ, నాగార్జున సాగరప్రాజెక్టు, పేపర్ అకౌంటు ఆఫీసరు.

## ప్రకటన

నాకు కాళేశ్వరంలో కర్నాల వీధిలో ఇల్లు, దర్బారువారి వీధిలో ఇల్లు, కోనేటిరాయుడి మండపం పక్క రెండు షోటలు, బొక్కిసంపాలెంలో భూములు ఉన్నవి. సదరు ఆస్తులను ఎవరు అమ్మివప్పటికిన్ని నాకు లేదని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

అర్. శివానందం
alias రామనాథం శివయ్య.

## ఎల్లరుకు పౌచ్చరిక నోటీసు

చెంగల్పట్టు జిల్లా, తిరుత్తణి తాలూకా, వేలూరు కృష్ణప్పనాయుడు కండిగ గ్రామంలోనుండు సాయప్పనేని చింతిమ నాయుడి కుమారుడు చిన్న చింతిమ నాయుడు ఇప్పటికి ఒక సంవత్సరమునకు పైగా జబ్బుపడి, మంచమునుండి లేవలేక అశక్తుడై అన్యస్త్రీడు గానున్నాడు. కొంతమంది దుర్బోధనచేత, కుటుంబ అవసరము, నిమిత్యము లేక తన భార్య నరసమ్మ, కూతురు చంద్రకళ, పిల్లను అనాధరణ చేయుటకు, తన కుటుంబ సొత్తులను పరాధీనం చేయ ప్రయత్నించుచున్నారు. ఆయన కుటుంబ మానేజరు కాదు. ఆయన భార్య నరసమ్మనే మానేజ్ మెంటు చేయుచున్నది. కాన తాను యేవిధమైన పరాధీనములు చేసినను, అవి ఆయన, సదరు భార్యనున్ను, కుమార్తెనున్ను బంధిపరచదు. ఇట్లు వార్త తరపున తీసుకోటీసును ఎల్లరకును ఎఱుకపరచడమైనది.

P. Rama Naidu,
Advocate for
S. Narasamma and
her daughter.

## 5 వ అసిస్టెంటు సిటీసివిల్ జడ్జి, మద్రాసు వారి నమక్షమున

O. S. నెం. 1297 of 1956
E. P. నెం. 615 of 1959

పిటిషనర్లు: కె. సుందరం అయ్యంగార్ ట్రస్టు ఎస్టేటు ట్రస్టీలు

రెస్పాండెంట్లు: ఎ.ఎ. అరుణాచలముదలియార్ & ఇతరులు

1. ఎ. ఎ. అరుణాచల ముదలియారు 2. వి. ముత్యాలు, 3. అమ్మాయి, 4. పోలాయి, 5. రాజారావు, 6. అచ్చియమ్మ, 7. బులిచెంకట్రావు, 8. కామరాజు, 9. నూర్యారావు, 10. భూదేవిఅమ్మ, 11. నూరియమ్మ.

వాది నెం. 10, వైకకారన్ నిధి, పురశైవాక్కం, మద్రాసులోని యిల్లు & భూమిని అమ్ముటకు దరఖాస్తు చేసినందున అమ్మకపువిభావములను నిర్ణయించుటకొరకు 1961 సెప్టెంబరు 30 తేదీ ఉదయము 11 గంటలకు వాయిదా వేయబడియున్నదని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇ ఎ విశ్వనాథన్,
పిటిషనర్ల తరపు అడ్వకేటు.

## ఆగ్నేయ రైల్వే

క్రింద తెలిపిన ఔట్-ఎజెన్సీలలో, వాటికెదురుగా పేర్కొన్న వివిధ రాకపోకలను వాటికి చెందిన రైల్-హెడ్‌కు తగినట్టి మోటారుబండ్ల మీద రవాణా పనులను నిర్వహించుటకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 25-10-61 వ తేదీ మ॥ 1 గంటవరకు తీసుకొనబడును.

| ఔట్ ఎజెన్సీ పేరు | స్థలము | నిర్వహించవలసిన రైల్ హెడ్ | నిర్వహించవలసిన రాకపోకలు |
|---|---|---|---|
| 1. విశాఖపట్టణము ఇండస్ట్రియల్ ఎస్టేటు | విశాఖపట్టణము ఆంధ్రప్రదేశ్ | విశాఖపట్నం టౌను | "స్మాల్స్" పార్సిలు మరియు గూడ్సు రాకపోకలు |
| 2. కరోరా | కరోరా, రైపూరు, మధ్యప్రదేశ్ | రైపూరు రైల్వే స్టేషను | "స్మాల్స్" గూడ్సు రాకపోకలు |
| 3. టాకర్‌పూర్ | టాకర్‌పూరు, బిలాస్‌పూరు, మధ్యప్రదేశ్. | బిలాస్‌పూరు రైల్వేస్టేషను | పాసింజరీ, లగేజి, "స్మాల్స్" పార్సిలు మరియు గూడ్సు రాకపోకలు |

ప్రతి టెండరు ఫారమునకు రు 5/- వంతున రోఖ్ఖము (తిరుగు జమ రాదు) రంజిత్ సేడియం, ఈజిక్ గార్డెన్సు, కలకత్తా-21 యందలి దిగువ సంతకము చేసినవారి ఆఫీసులో రోడ్ ట్రాన్సుపోర్టు పెక్సులో ఆఫీసు పనిచేయు దినములలో చెల్లించి, టెండరు ఫారములు, ఇతర వివరములు పొందవచ్చును.

ప్రతి టెండరుకు ధరావత్తు రు 2000/-. విజయము పొందిన టెండరుదార్లకు యీ సొమ్ము వాపసు యివ్వబడును. విజయము పొందిన టెండరుదార్లు 10,000 సెక్యూరిటీ క్రింద డిపాజిట్టు చెల్లించవలెను. ఈ మొత్తమును టెండరు అంగీకరించిన 15 రోజులలోగా చెల్లించవలెను.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

# శ్రీవారి లంగరు

## అమెరికన్ బృందానికి మెక్సికో నాయకత్వం

### అంతర్ ప్రాంతీయ డేవిస్‌కప్ టెన్నిస్ పోటీలు

న్యూయార్కు, సెప్టెంబరు 19:

న్యూఢిల్లీలో ఈ నెల 30 నుంచి అక్టోబరు 2 వరకు జరిగే అంతర్ ప్రాంతీయ డేవిస్‌కప్ సెమిఫైనల్సు పోటీలో నలుగురు సభ్యులు కల అమెరికా బృందానికి ప్రసిద్ధ టెన్నిస్ ప్రవీణుడు మెక్సికో నాయకత్వం వహిస్తారు.

మెక్సికో కాకుండా నైట్సు రీడ్, డాన్ జెల్, మార్టిన్ గ్రైట్సెక్ ప్రభృతులు ఉంటారు. వీరు భారతదేశం జట్టుతో ఆడతారు.

మనదేశం తరఫున ఆజేవారిలో నరేష్‌కుమార్, ప్రేమ్‌జిత్ లాల్, జైదీప్ ముఖర్జీ ప్రభృతులు ఈ నెల 2 వ తేదీన కలకత్తా నుంచి ఢిల్లీ వెళ్లారు. వీరు ముగ్గురూ కూడా పోటీలలో పాల్గొంటారు.

## బోనస్ సంఘం నియామకం

### వచ్చే నెలాఖరుకు అధికార ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: పారిశ్రామిక సంస్థలు ఏ పరిస్థితులలో బోనసు ఇవ్వవలసి వుంటుందో తెలిపే బోనసు సంఘ నియామకం గురించి వచ్చే నెల వారంలో చెన్నపురిలో అఖిల భారత కార్మిక మహాసభ పూర్తవగానే, ప్రకటన వెలువడుతుంది.

రైల్వేలు, తంతి తపాలాశాఖ, మరికొన్ని ప్రజావసరశాఖలు మినహా తితిమా ప్రయోజనాలు, ప్రభుత్వరంగాని కంతటికీ బోనసుసంఘ నిర్ణయాలు వర్తిస్తాయి. ఈసంఘం, అంశాలు విచారించవలసిందీ, అక్టోబరు 9,10, తేదీలలో చెన్నపురిలో సమావేశంలో తేల్చుతారు. ఈ బోనసు సంఘానికి శ్రీ యం. ఆర్. మెహర్ అధ్యక్షుడు వహిస్తారు. శ్రీ యం. గోవిందరెడ్డి, శ్రీ బి. యన్. గంగూలీ, సభ్యులుగా వుంటారు. యజమాని-కార్మిక ప్రతినిధులు ఇద్దరో, నలుగురో చేరుతారు.

ఏ అంశాలు విచారించవలసిందీ ఒక ముసాయిదాను కార్మికశాఖ రూపొందించింది. పరిశ్రమలో తీవ్ర వ్యవస్థను ఈ బోనసు చెల్లింపుకు ఎంతవరకు ముడిపెట్టాలి, ఏ పరిస్థితులలో చెల్లించాలి, అనగా, ప్రాంతాలవారీయా లేక పరిశ్రమ వారీయా? అన్నవి ఇందులో పేర్కొన్నారు. పైగా కొంత మొత్తం మించితే, మిగిలింది జాతీయ ఋణ పత్రాల రూపంలో చెల్లించవచ్చా, కూడదా? అన్న సంగతికూడా బోనసు సంఘం పరిశీలిస్తుంది. బోనసు తగాదాల పరిష్కారానికి తగు సిబ్బందిని నియమించాలని సూచించవచ్చు.

## లారీ నర్మదానది వరదపాలు

### ఆరుగురి గల్లంతు

ఇండోర్, సెప్టెంబర్ 18: 6 మంది మనుషులు కొన్ని పశువులను తీసుకెళుతున్న ట్రక్కు (లారీ) బార్వాహ్ వద్ద నర్మదానదిపై కట్టిన వంతెనను దాటుతుండగా వరదల్లో కొట్టుకపోయిందని నేడిక్కడికి తెలియవచ్చింది.

లారీడ్రైవరు, ఓవరుతో సహా 6 మంది మనుషులు, పశువులు వరదల పాలైనారని భయపడుతున్నారు.

ఖాట్లాట్ బ్రిడ్జి మీద యిప్పటికి మూడు రోజులనుండి రాకపోకలు బంద్ అయాయి. ఈ బ్రిడ్జివద్ద నర్మదా నీటిమట్టము 20 అడుగులు.

నేటి మధ్యాహ్నంనుండి నర్మదా, తపతీ నదులు వరదలు తగ్గుముఖం పట్టాయి. నర్మదానది నీటిమట్టం నేటి ఉదయం 34.26 అడుగుల స్థాయి నందుకొన్నదని, గత 43 ఏండ్లలో యింతగా ఎన్నడూ పొంగలేదని, అంక శాస్త్రవేత్తల అభిప్రాయం. ప్రాంతాలవారీయా లేక పరిశ్రమ వారీయా? అన్నవి ఇందులో పేర్కొన్నారు. పైగా కొంత మొత్తం మించితే, మిగిలింది జాతీయ ఋణ పత్రాల రూపంలో చెల్లించవచ్చా, కూడదా? అన్న సంగతికూడా బోనసు సంఘం పరిశీలిస్తుంది. బోనసు తగాదాల పరిష్కారానికి తగు సిబ్బందిని నియమించాలని సూచించవచ్చు.

## అన్నామలై నగర్ ఫుట్ బాల్ పోటీలు

### వెంకటేశ్వర విశ్వ విద్యాలయం టీము

తిరుపతి, సెప్టెంబరు 19: అన్నామలై నగర్ లో వచ్చే శుక్రవారంనుండి ఆరంభిస్తుయే దక్షిణమండల అంతర్విశ్వవిద్యాలయ ఫుట్ బాల్ పోటీలకు వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి ఈ క్రిందివారితో టీము ఏర్పడింది :—

ఎన్. సూర్యప్రకాశ్ (కెప్టెన్), ఎమ్. జార్జి (ప్రభుత్వ ఆర్ట్సుకళాశాల, అనంతపురం), పి. ఎన్. రెడ్డియప్ప, జి. కె. వెంకట్రామన్, బి. సుబ్రమణ్యం (శిక్షణ కళాశాల, మదనపల్లి), పి. బర్నాబస్, పి. శ్రీనివాసులు (ఉస్మానియా కళాశాల, కర్నూలు), కె. బి. లక్ష్మీనారాయణ, ఎస్. అబ్దుల్ రహమాన్, ఎ. నాగేశ్వరరావు (విశ్వవిద్యాలయ కళాశాల, తిరుపతి), డి. ఎల్. రామ్మూర్తి, ఎస్. పి. కామరాజు (వెంకటేశ్వర ఆర్ట్సుకళాశాల, తిరుపతి), పి. మునిరత్నం (ఇంజనీరింగ్ కళాశాల, అనంతపురం).

శ్రీ వెంకటేశ్వరజట్టు శుక్రవారం నాడు కర్నాటక విశ్వవిద్యాలయ జట్టుతో ఆడుతుంది.

## ఎమ్. జి. భావే మృతి

### క్రికెట్ బోర్డు మాజీ కార్యదర్శి

బొంబాయి, సెప్టెంబరు 19: క్రికెట్ కంట్రోల్ బోర్డు మాజీ కార్యదర్శి, క్రీడాప్రేమికుడు అయిన శ్రీ ఎమ్. జి. భావే గత సోమవారం గుండెపోటుతో మరణించారు. మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా శ్రీ భావే 14 ఏళ్లు పనిచేశారు. ఆయన మృతికి సంతాపసూచకంగా పూనా నగరపాలక సంఘం గౌరవసమావేశం నివాళి అర్పించింది.

## అస్సాం కొండజాతి నాయకుల సమావేశం

### ఎన్నికలలో పాల్గొనే విషయంపై అక్టోబరు 6 న చర్చలు

షిల్లాంగ్, సెప్టెంబరు 19: అస్సాం కొండజాతిప్రజలకు ఒక ప్రత్యేక రాష్ట్రాన్ని నిర్మించాలని కోరే కొండజాతి నాయకుల మహాసభ కార్యాచరణ మండలి అక్టోబరు 6 న సమావేశమయి, వచ్చే సాధారణ ఎన్నికలలో మహాసభ పాల్గొనకుండా ఉండాలా వద్దా అనే విషయంపై నిర్ణయం జరగుతుంది.

అయిజాల్ వద్ద సమావేశమవుతున్న ఈ మహాసభ ఒక తీర్మానంలో ఈ విషయాన్ని తెలియారు. క్రితంసారి జూన్‌లో సమావేశమయినప్పుడు సాధారణ ఎన్నికలలో పాల్గొనకూడదని, అక్టోబరు 24 కల్లా మహాసభ తాలూకు శాసనసభ్యులందరూ తమ తమ సభ్యత్వాలకు రాజీనామా యివ్వాలని, ఆ తేదీన సహాయ నిరాకరణోద్యమంకూడా ప్రారంభించాలని నిశ్చయించారు.

## సమితిలో కమ్యూనిస్ట్ చైనా సభ్యత్వ సమస్య

### రష్యా, న్యూజిలెండ్‌ల ప్రతిపాదనపై తీవ్రవాదోపవాదాలు రేగే సూచన

సమితి కార్యాలయం, (న్యూయార్క్, సెప్టెంబరు 19: ఐక్యరాజ్య సమితిలో కమ్యూనిస్టుచైనాకు న్యాయంగా సంక్రమించవలసిన హక్కులను సర్వప్రతినిధిసభ పునరుద్ధరించాలని సోవియట్ యూనియన్ కోరింది.

చైనా ప్రాతినిధ్యాన్ని గురించిన మామూలు అంశాన్ని మాత్రమే సభ పరిశీలించాలన్న న్యూజిలెండ్ ప్రతిపాదనను యీ సోవియెట్ ప్రతిపాదన ప్రతిఘటిస్తున్నది. సర్వప్రతినిధి సభ చర్చించనున్న తాత్కాలిక అజెండాలో యీ అంశాన్ని చేర్చాలని సోవియెట్ యూనియన్ కోరింది.

సభ చర్చించే అంశం విస్తృతరూపంలో ఉండవలసిందీ నిర్ణయించటానికి పాధ్యక్ష సంఘంలో తీవ్రవాద ప్రతివాదాలు చెలరేగగలవని యీ ప్రతిపాదనలను బట్టి ఊహించవచ్చు.

## మక్కా యాత్రికులు

### మూడేళ్ళలోగా మళ్ళా వెళ్ళరాదని నిషేధం

బొంబాయి, సెప్టెంబరు 18: మక్కా యాత్ర చేసినవారు మూడేళ్ళలోగా రెండవసారి మక్కాదర్శనం చేసుకోవటానికి అనుమతి నివ్వరాదని భారత ప్రభుత్వం నిశ్చయించినదని నేడిచట మక్కా సమితి పెద్ద డిచేసింది.

ఈ నిర్ణయం ప్రకారం 1959 నుండు మక్కాయాత్ర చేసినవారికి 1962 లో మాత్రము మళ్ళా అచటికి వెళ్ళటానికి అనుమతి లభిస్తుంది. ప్రభుత్వ నిర్ణయం 1962లోని యాత్రా సమయం నుండి అమలులోకి వస్తుంది.

## కిచార్, సిల్చార్ జిల్లాల పేచీలు

### కాంగ్రెస్ కార్యవర్గం పరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: కచార్, సిల్చార్, కరీంగంజ్ జిల్లాల కాంగ్రెసు సంఘాలకు అస్సాం ప్రదేశ్ కాంగ్రెసులో వచ్చిన పేచీని కాంగ్రెసు కార్యవర్గం నేడు పరిశీలించింది. మూడు కాంగ్రెసు సంఘాలు, కచార్ కాంగ్రెసు వాదులు 17 మంది ఇచ్చిన సంజాయిషీదృష్ట్యా, వ్యవహారం పరిష్కరించేందుకు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిలకు అధికారం ఇచ్చింది.

నేటి చర్చలదృష్ట్యా ఆ 17 మంది పైన, మూడు కాంగ్రెసు సంఘాలపైన, క్రమశిక్షణ చర్యలను ప్రదేశ్ కాంగ్రెసు విరమించగలదని భావిస్తున్నారు.

ఎన్నికల ప్రణాళికా ముసాయిదాపై అసంతృప్తి చర్చ జరిగింది. ఈ ప్రణాళిక 6 పేజీ మాటలతో కూడి వున్నది. దీపు పత్రికలకు విడుదల చేస్తారు. మధ్యలో జరుగనున్న అ. భా. కాం. సంఘ సమావేశంలో దీనిని ఆమోదిస్తారు. ఈ ప్రణాళిక ముఖ్యంగా భావనగర్ నిర్ణయాల సమీక్షించి రూపొందించారు. అంతర్జాతీయ పరిస్థితి, ముఖ్యమంత్రుల సమావేశం ఇటీవల గావించిన నిర్ణయాలు, ఇందులో పేర్కొనబడినవి. దేవబాగరి లిపిని గురించి ఏమీ చెప్పలేదు.

ప్రభుత్వరంగం విస్తరణ, పారిశ్రామికీకరణ జరగాలని ఈ ప్రణాళిక నొక్కి చెపుతున్నది. అత్యవసర సరుకుల ధరలను నిలకడగా వుంచుతామని, పన్నుల వ్యవస్థ సరిదిద్ది ఆదాయాలలో ఎనుము దిగుమతులు చాలావరకు తగ్గిస్తామని హామీ నిస్తున్నది. 6-11 మధ్య వయస్సుగల పిల్లలకు తృతీయ ప్రణాళికలో ఉచిత విద్యాబోధన జరుగుతుంది.

విదేశీదురాక్రమణలనుంచి భారతదేశాన్ని రక్షించవలసిన, ఆక్రమించిన భూభాగాల నుంచి, చైనా ఖాళీ చేసేట్లు చేయగలమని కూడా స్పష్టం చేస్తున్నది.

## ఎన్నికల్లో తమిళ దేశీయపక్షము పోటీ

మద్రాస్, సెప్టెంబరు 18: నూతనముగా ఏర్పడిన తమిళదేశీయ పక్షము వచ్చే సాధారణ ఎన్నికలలో పోటీ చేయాలని నిన్న సాయంత్రము ప్రథమ వార్షిక సమావేశములో నిశ్చయించారు. సమావేశానికి శ్రీ ఇ. వి. కె. సంపత్ అధ్యక్షతి వహించారు.

పోటీ చేయవలసిన నియోజకవర్గాలు అభ్యర్థుల నిర్ణయాధికారమును జనరల్ కౌన్సిలకు ఇచ్చారు.

మద్రాస్ నగరమును 'ఏ' రకగతి నగరముగా పరిగణించాలని, కేంద్రము నుండి విడిపోయే అధికారముతో భాషా రాష్ట్రాలకు సంపూర్ణమైన స్వాతంత్ర్యము వుండాలని, పన్నుల భారలను తగ్గించుటకు చర్యలు తీసుకోవాలని తీర్మానాలు చేశారు. మరొక తీర్మానము ద్వారా సరిహద్దుల సంరక్షణకు కేంద్ర ప్రభుత్వము తీసుకుంటున్న చర్యలను సమర్థించి తమిళుల సహకారమును హామీ ఇచ్చారు.

# మద్రాసు వార్తలు

## తమిళనాడులో నెహ్రూ పర్యటన కార్యక్రమం

మద్రాస్, సెప్టెంబరు 19: ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ అక్టోబరు 5 వ అఖిలభారత కాంగ్రెసు సమావేశము పూర్తి అయినతరువాత మూడురోజులు తమిళనాడులో పర్యటిస్తారు. అక్టోబరు 6 ఉదయం బయలుదేరి మధురనుండి అందిపట్టి, పల్లపట్టు, సిలుక్కువరపట్టి, సిలబోట్టాయి, బోడినాయకనూర్ వెడతారు. ఆ సాయంత్రము థేనిలో బహిరంగ సభలో ఉపన్యసిస్తారు. వైగై రిజర్వాయర్ సందర్శించి రాత్రి బయలుదేరి జైల్లో పాలాచీ చేరుకుంటారు. 7 వ తేదీన పాలాచీనుండి పరాంబికుళము వెళ్లి పరాంబికుళము ప్రాజెక్టుకు ప్రారంభోత్సవము జరుపుతారు. పాలాచీలో బహిరంగసభలో ఉపన్యసించి పలని వెడతారు. అక్కడనుంచి రాత్రి రైల్లో మద్రాసుకు బయలుదేరుతారు.

8 వ తేదీ ఉదయం అడయార్‌లో స్వచ్ఛంద ఆరోగ్యసేవా పథకమునకు శంకుస్థాపనచేసి ఆ తరువాత ఐలెండు గ్రౌండ్సులో పంచాయతీల మహాసభను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం గాంధీ మండపములో సాంఘిక సేవా కార్యకర్తల (సమితులు) సమావేశములో మాట్లాడి, కౌన్సర్ ఆస్పత్రిని చూస్తారు. సాయంత్రము 6 గంటలకు ఐ. జి. కార్యాలయం ఎదురుగా బీచిలో బహిరంగసభలో మాట్లాడుతారు.

ఢిల్లీకి బయలుదేరి వెళ్లేముందు 9 వ తేదీన జింఖానా క్లబ్‌దగ్గర కామరాజ్ విగ్రహమును ఆవిష్కరిస్తారు.

## మామండూరుదగ్గర గుడ్సుబండికి ప్రమాదం

మద్రాస్, సెప్టెంబరు 19: రాయచూర్-అరక్కోణం పాసెంజర్‌లో ఇవాళ ఉదయం సందలూరునుండి అరక్కోణం వస్తున్న గుడ్సుబండీ మామండూర్ దగ్గర ఒక ఇనుకతిన్న పట్టినట్టు తెలుస్తున్నది. ఈ ప్రమాదములో డ్రయివరు, గార్డులకు స్వల్పముగా గాయాలు తగిలాయి. రైల్వేఆస్తికి బాగా నష్టము సంభవించింది. రైళ్ళరాకపోకలకు మాత్రము ఆటంకము ఏర్పడలేదు.

## ఎన్నికల్లో తమిళ దేశీయపక్షము పోటీ

మద్రాస్, సెప్టెంబరు 18: నూతనముగా ఏర్పడిన తమిళదేశీయ పక్షము వచ్చే సాధారణ ఎన్నికలలో పోటీ చేయాలని నిన్న సాయంత్రము ప్రథమ వార్షిక సమావేశములో నిశ్చయించారు. సమావేశానికి శ్రీ ఇ. వి. కె. సంపత్ అధ్యక్షతి వహించారు.

పోటీ చేయవలసిన నియోజకవర్గాలు అభ్యర్థుల నిర్ణయాధికారమును జనరల్ కౌన్సిలకు ఇచ్చారు.

మద్రాస్ నగరమును 'ఏ' రకగతి నగరముగా పరిగణించాలని, కేంద్రము నుండి విడిపోయే అధికారముతో భాషా రాష్ట్రాలకు సంపూర్ణమైన స్వాతంత్ర్యము వుండాలని, పన్నుల భారలను తగ్గించుటకు చర్యలు తీసుకోవాలని తీర్మానాలు చేశారు. మరొక తీర్మానము ద్వారా సరిహద్దుల సంరక్షణకు కేంద్ర ప్రభుత్వము తీసుకుంటున్న చర్యలను సమర్థించి తమిళుల సహకారమును హామీ ఇచ్చారు.

## మద్రాస్ శోభ: నెహ్రూ ప్రశంస

మద్రాసు, సెప్టెంబరు 18: ప్రధాన మంత్రి నెహ్రూ కార్పొరేషన్ మేయర్‌కు ఒక సందేశము పంపుతూ మద్రాసు అంటే తనకు ప్రత్యేకమైన మోజు వుందనీ మద్రాసు రావటం అంటే హుషారుగా వుంటుందని తెలియజేశారు.

274 వ కార్పొరేషన్ పంచాపన మహోత్సవము సందర్భమున పంపిన శుభాకాంక్షలలో శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు: "పురపాలక సంఘ నిర్వాహకులపై బాధ్యత చాలావుంది. నగరమును అందముగా తీర్చిదిద్దుటకు వారు పనిచేయవలసివుంటుంది. పౌరులకు సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత కూడా వారిపైనవుంది. మద్రాసు అందుకు కృషిచేస్తూ కొంతవరకు జయప్రదమైనదని కూడా నాకు తెలుసును. ఇంకా విజయం సాధించగలరని కూడా నా విశ్వాసము."

## షష్టి భజనసంఘం వార్షికోత్సవము

షష్టి భజనసంఘంవారి పంచమ వార్షికోత్సవము సందర్భమున అడయార్ తిరుక్కులు ఇరైప్పణి భజనసంఘంవారు 28 వ తేదీన శనివారం ఉదయం 7 గంటలకు శ్రీ చెన్నమల్లేశ్వర ఆలయంలోని అరుణగిరి నాథస్వామికి అభిషేకము జరిపిస్తారు. 8 గంటలనుండి సాయంత్రము వరకు భజనలు ఉపన్యాసములు రాత్రి 8 గంటలకు వరదాముత్తియప్పన్ వీధిలో నారాయణగురుపయ్యాట్టై రామానుజ కూటమునుండి ఊరేగింపు జరుగుతుంది.

## డి. యం. కె. ఊరేగింపు

స్వతంత్ర ద్రవిడనాడు ద్రవిడుల జన్మహక్కు అని నిన్న సాయంత్రము తిరువళ్ళిక్కేణి బీచిలో జరిగిన సభలో ద్రవిడ మున్నేట్రకజగము వాయకులు చెప్పారు.

పార్టీ 12 వ వార్షికోత్సవమును పురస్కరించుకొని మద్రాసు జిల్లాసంఘం ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో డి. యం. కె. సభ్యులను అధికముగా ఎన్నుకొని ద్రవిడనాడు వాంఛను వ్యక్తముచేయాలని ప్రజానీకానికి శ్రీ కె. అంబజగన్ విజ్ఞప్తి చేశారు. శ్రీయుతులు కరుణానిధి, వి. ముత్తుస్వామి, పురుషోత్తంవాయర్ (కేరళ) కె. పి. జనార్దనన్, ఇ. ఆర్. చేజియన్ కూడా మాట్లాడారు.

## తిరువాంకూరు

[తెలుగులో వార్తలు: ఉ॥ 11 మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8. మ॥ 1-30; సా॥ 6; రా॥ 9]

### శుక్రవారం, సెప్టెంబరు 22:

#### హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని: దేవీస్తుతి కీర్తనలు 6-55 కార్యక్రమ వివరణ 7-15 కమలా రాఘవన్ 7-40 గాంధీ కథ 8-15 హిం. వా. 8-30 హిందూస్తానీ సంగీతశిక్షణ: రాగ్ దుర్గ. మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ రిలే) 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ రిలే) 1 స్త్రీలకు (హిందీ) 1-30 మాణిక్ రావు రాయచూర్‌కర్: ఖయాల్ 2 బి పలె 2-10 ఉ. వా. 2-20 బి పలె.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ప్రేమచంద్ రూపకం (ఉర్దూ) 7-15 గాంధీకథ (ఉర్దూ) 7-30 కర్నాటక సంగీత కచేరీ 9-15 ఉ. వా. 9-30 దక్షిణాఫ్రికాలో భారతీయుల హక్కులు రూపకము (తెలుగు) 9-45 అడివి బాపిరాజు గారిని గూర్చిన జ్ఞాపకాలు 10 మహాభక్త శ్రీనివాస శాస్త్రి: ప్రసంగము 10-10 మాణిక్ రావు రాయచూర్‌కర్: ఖయాల్ కళావతి 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

#### హైదరాబాదు (బి)

(49.02 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎఫ్‌ఎం. మ॥ 11-40 హైదరాబాద్ ఎఫ్‌ఎం. 12-10 ఎస్. లలితకుమారి. వీణ 12-30 ఎఫ్‌ఎం 1-0 ఎస్. లలితకుమారి వీణ 1-30 ఎఫ్‌ఎం 2-0 కమలా రాఘవన్.

సా॥ 6-0 హైదరాబాద్ ఎఫ్‌ఎం 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎఫ్‌ఎం 9-15 లలితసంగీత: 9-30 ఎఫ్‌ఎం 10-30 ప్రసారసమాప్తి.

#### జయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 భక్తి రంజని (హైదరాబాద్ నుండి రిలే) 6-55 ప్రసార విశేషాలు 7-15 హైదరాబాద్ పలె 7-40 గాంధీ కథ.

మ॥ 11-30 రాష్ట్రగానము 12-10 క్లాసికల్ నిలయవిద్వాంసుడు 12-30 కార్మికులకార్యక్రమం 

# శ్రీశైల జీర్ణోద్ధరణ నిధి

## ఉదారంగా విరాళాలు ఇచ్చి నిధి సేకరణను జయప్రదం చేయండి

శ్రీశైలం జగద్విఖ్యాతమైన దివ్యక్షేత్రం ఈ పుణ్యక్షేత్రం భక్తకోటికి ఇంకా బాగా అందుబాటులోకి రావాలన్నా, భక్తులు తదితరులు ఏటికి ఏడాదీ దీన్ని సందర్శించేభాగ్యం కావాలన్నా ఈ మహాక్షేత్రంలో అనేక కార్యాలు, పనులు ఏర్పడవలసిన అవసరం ఎంతైనా వున్నది. కనీసం 12 లక్షల రూపాయలైనా వుంటేనే గాని ఈ పని నేరవేరదని భావించి ప్రభుత్వం ప్రత్యేక సంఘ నియామకం ద్వారా శ్రీశైల మల్లికార్జున స్వామి పునరుద్ధరణ కార్యక్రమాలపానికి ఉద్యమించింది. పరమపవిత్రమైన ఈ మహాక్షేత్ర జీర్ణోద్ధరణకై జరుగుతున్నదీ సేకరణ కృషిని వితరణ శీలురైన పిన్నలు, పెద్దలు, భక్తులు, సంస్థలు, యథాశక్తి విరాళాలు ఇచ్చి, జయప్రదం చేయవలసిందని 'ఆంధ్రపత్రిక' విజ్ఞప్తి చేస్తున్నది.

### నేటి విరాళాలు

మద్రాసు, సెప్టెంబరు20: శ్రీశైల భ్రమరాంబామల్లికార్జునస్వామి పునరుద్ధరణ నిధికి నేడు ఆంధ్ర పత్రిక కార్యాలయానికి చేరిన విరాళాలు:

| | |
|---|---|
| పోగుమాడి గోపాలకృష్ణ గోఖలే, మిర్యాలగూడెం | 15-00 |
| వి. హెచ్. ఆర్. కె. నారాయణన్, గుడ్లవల్లేరు కృష్ణా జిల్లా | 10-00 |
| పున్న వెంకటరాజు సన్ అండ్ కో ఇన్‌స్పెక్టర్, క్లాత్ మర్చెంట్సు, రాజమండ్రి | 10-00 |
| వి. వెంచురామిరెడ్డి దామరమడుగు | 10-00 |
| శ్రీరాం, న్యూసైన్సు కాలేజి హైదరాబాదు, నారాయణగూడెం | 10-00 |
| కె. సత్యం, పెదకొచ్చిన్, కొచ్చిన్ | 5-00 |
| వి. గోపాలం, మెయిన్‌రోడు బిస్తుపూర్, జంషెడ్‌పూర్ | 5-00 |
| మద్దుల వాసుదేవమూర్తి, ఇన్ కంటాక్సు ప్రాక్టీషనర్, రాజమండ్రి | 5-00 |
| వి. సాంబమూర్తి, సైదేపూడి దొండపాడు, కృష్ణాజిల్లా | 2-00 |

పెక్కు:

సవరయిగ కన్‌స్ట్రక్షన్ ప్రయివేటు లిమిటెడ్, ఇంజనీర్లు, కంట్రాక్టర్లు, హెడ్ ఆఫీసు, ఏలూరు, క్యాంపు: విజయపురిసౌత్, గుంటూరు జిల్లా రు. 58-00.

నేడు మనియార్డర్ల ద్వారా వచ్చిన సొమ్ము రు. 309-59

వివరాలు రేపు ప్రకటింపబడును.

| | |
|---|---|
| నేటి మొత్తం | 439-59 |
| పాత మొత్తం | 48,977-56 |
| వెరసి | 49,417-15 |

### నిన్నటి విరాళాల వివరాలు

నిన్న 19 వ తేది మనియార్డర్ల ద్వారా అందినవి. 228 98 వివరాలు. మునిసిపల్ హైస్కూల్ సెకండరీ స్కూలు, బాపట్ల గుంటూరుజిల్లా:—

| | |
|---|---|
| III వ క్లాసు 'ఎ' విద్యార్థులు | 10-59 |
| " 'బి' " | 2-71 |
| 7 వ క్లాసు 'ఎ' " | 2-06 |
| " 'బి' " | 2-43 |
| " 'సి' " | 2-36 |
| 6 వ క్లాసు 'ఎ' " | 2-83 |
| " 'బి' " | 5-80 |
| " 'సి' " | 5-76 |
| హెచ్ ఎఫ్ | 7-37 |

బాలసంఘం, కరాటే సూర్యదేవర గోపాలేశ్వరరావు, బాబూజీ, వేములపల్లి కృష్ణాజిల్లా:—

2 వ ఫారమ్ విద్యార్థులు దాలపరి చంద్రశేఖరరావు, సూర్యదేవర నాగేశ్వరరావు, పాలపర్తి సుబ్బయ్య, సూర్యదేవర వెంకటేశ్వరరావు, సూర్యదేవర వెంకట సుబ్బయ్య, గొల్లపూడి వెంకటప్పయ్య (తలా రు. 1-00.)

వల్లూరి వీరేశలింగం, సూర్యదేవర కృష్ణదేవరాయలు (తలా రు. 2-00.)

| | |
|---|---|
| సూర్యదేవర భాస్కరరావు | 10-00 |
| 5 వ ఫారం: | |
| సూర్యదేవర పాపారావు | 5-00 |
| " కోటయ్య | 2-00 |
| " కోటేశ్వరరావు | 2-00 |
| " బసవమ్మ | 2-00 |
| " అశోక | 1-00 |
| " వెంకటప్పయ్య | 1-00 |
| వాసిరెడ్డి వెంకటరావు | 2-00 |
| " పిచ్చమ్మ | 2-00 |
| " పూర్ణచంద్రరావు | 1-00 |
| " రామనాథం | 1-00 |
| " షేక్ మహబూబ్ | 1-00 |
| I వ ఫారమ్: | |
| సూర్యదేవర రామారావు | 2-88 |
| సుబ్బారావు | 5-00 |
| వెంపటి కృష్ణమూర్తి | 2-00 |
| వేములపల్లి గ్రామమహిళాసంఘం | 5-00 |
| కొత్తకొండ వెంకటసుబ్బారావు | 2-00 |
| తెంగిరాల శ్యామసుందరశాస్త్రి | 2-00 |
| వెంపటి రామచంద్రమూర్తి | 1-00 |

జిల్లా పరిషత్ హైస్కూల్ సిబ్బంది, చెన్నూరు కృష్ణాజిల్లా:

కె. సత్యనారాయణ, ఎస్. వెంకటాచారి, పి. వల్లభాచార్యులు, ఎస్. లక్ష్మీకాంతారావు, జె. వెంకటేశ్వర్లు, ఎం. శ్రీరామమూర్తి, కె. తెలగరాజు, ఎస్. అంజనేయులు, వై. యామరావు, వై. ముక్తిలింగం, ఎం. లక్ష్మీనారాయణ, వి. శ్రీనివాసరావు, సి హెచ్. వెంకటేశ్వర్లు 12-00.

| | |
|---|---|
| జిల్లా పరిషత్ మిడిల్ స్కూలు టీచర్లు, గొల్లపల్లి, హెడ్‌మాస్టర్ ద్వారా వసూళ్ళు: | |
| వంగలేటి రామకృష్ణమూర్తి, ఎ. వి. నారాయణరాజు, సి హెచ్. భాస్కరరావు, సి. హెచ్. పతిరాజు, కె. హెచ్. సత్యనారాయణమూర్తి, ఎస్. గంగిశెట్టి, పి. శ్రీరామమూర్తి, జి. వీరభద్రం, వి. నాగభూషణం, ఎం. సత్యనారాయణమూర్తి (తలా రు 1-00) | |
| కొతు రామయ్య, గార్లపాడు, ధేనుకొండ, గుంటూరుజిల్లా | 10-00 |
| దేవరపల్లి సుబ్బరామిరెడ్డి గార్లపాడు ఒంగోలుతాలూకా | 10-00 |
| బాలసంఘం, వేములపల్లి కృష్ణాజిల్లా: | |
| సూర్యదేవర అన్నపూర్ణమ్మ | 2-00 |
| " కోటేశ్వరరావు | 1-00 |
| " సీతాంధవమ్మ | 1-00 |
| వెంపటి వెంకటగంగాధరశాస్త్రి | 2-00 |
| వెల్లంకి లక్ష్మీప్రసాద్ | 1-00 |
| దేవభక్తుని కోటేశ్వరరావు | 2-00 |
| వాసిరెడ్డి బసవయ్య | 1-00 |
| 3 వ ఫారం: | |
| సూర్యదేవర సాంబశివరావు, నరసింహారావు, రాధాకృష్ణమ్మ, కోటయ్య లక్ష్మయ్య (తలా రు 2-00) | |
| నల్లూరి రామారావు, వాసిరెడ్డి శక్తేశ్వరరావు (తలా రు 1-00) | |
| జి. సీతమ్మ c/o సి. రెడ్డప్పరెడ్డి, కలెక్టరేట్సు | 6-00 |
| (ముదిగొండ కోటిలింగం, ఆంధ్రా సిమెంటు కంపెనీ లిమిటెడ్, విజయవాడ; కె. పకీరప్ప, మేనేజరీ, ఐస్ కొత్తపేట, మదనపల్లి మాజేటి సత్యనారాయణ, గుంటూరు జి. పేదాంతరెడ్డి, ఎక్జిక్యూటివ్ ఆఫీసరీ, మున్నంగి, గుంటూరు జిల్లా. సద్రహ్మ గోపేశ్వరి మెడికల్ షాపు, విజవలూరు, నెల్లూరు జిల్లా, అడపాల గోవిందప్రసాదరెడ్డి, విజవలూరు, నెల్లూరుజిల్లా పూండ్ల పోలిరెడ్డి విజవలూరు, నెల్లూరుజిల్లా (తలా రు 5-00) | |
| ప్రయాగ శివరామయ్య, అగ్రహారం, గుంటూరు | 2-56 |
| వి. వెంకటేశ్వరరావు, మారీసుపేట, తెనాలి, గుంటూరు జిల్లా | 2-00 |
| పుష్ప కొండయ్య, పుష్పమూడి గ్రామం, నెల్లూరు జిల్లా | 2-00 |
| జి. రఘుపతి, కొత్తలంక, తూర్పు గోదావరి జిల్లా | 2-00 |

### గమనిక

విరాళములు ఆంధ్రపత్రిక, 7 తంబుచెట్టివీధి, మద్రాసునకు పంపవలెను.

★

కవర్లలో డబ్బుపెట్టి పంపరాదు. అట్లా పంపడము చట్టవిరుద్ధమని గ్రహించవలెను.

## భద్రాద్రి రాముని కల్యాణ మంటపం

### రాతి స్థంభాలపై 110 మంది శిల్పుల చెక్కడం

హైదరాబాద్, సెప్టెంబరు 20: భద్రాచలంలో శ్రీరామనవమి పుత్సవాలు జరిగే కల్యాణమంటప నిర్మాణానికి సూటిపదిమంది శిల్పులు రాతి స్థంభాలపై చక్కని శిల్పాలు చెక్కుతున్నారని, కల్యాణోత్సవ మండప నిర్మాణానికి చురుకుగా పని జరుగుతోందని దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య నిన్న భద్రాచలం నుంచి తిరిగి వచ్చాక చెప్పారు.

రామదాసు ధ్యాన మందిరాన్ని నిర్మించాలని భద్రాద్రి రామాలయ సముద్ధరణ సంఘంవారు తీర్మానించారు. మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి భద్రాద్రి నిధికి ఇచ్చిన రు. 10 వేల విరాళముతో ఒక విశ్రాంతి భవనాన్ని నిర్మించారని అది పూర్తి కావస్తోందని తెలుస్తోంది. శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానమువారు కట్టిస్తున్న యాత్రికుల సత్రానికి గోడలు కొంతవరకు లేచినవి.

భద్రాద్రి దగ్గర గోదావరిపై నిర్మిస్తున్న వంతెన వచ్చే సంవత్సరం చివరకు పూర్తి అయ్యే అవకాశము వుందని తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎ. పి. జైన్ నేడు ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకుని పార్టీ వ్యవహారాలు చర్చించారు. శ్రీ నెహ్రూ 24 వ తేదీన వెడతారు.

| | |
|---|---|
| పూల లక్ష్మన్న, జ్యూయెలర్స్, కదిరి | 1-50 |
| పులవాల శంకర్, పాటమర్రి | 1-25 |
| ఇ. వెంకటరామ శాస్త్రి, రాయచూరు | 1-03 |

పచిపెట్టి నరసింహస్వామి, విజవలూరు, నెల్లూరుజిల్లా; పి. మోహనరావు, చెన్నూరు, కృష్ణాజిల్లా, పూండ్ల కృష్ణారెడ్డి, విజవలూరు, కొవ్వూరు పెళ్ళూరు రమణయ్యనాయుడు అవయ్యనాయుడు ఎస్. రంగనాయకమ్మ పి. ఎస్. కృష్ణమూర్తి, విజవలూరు, నెల్లూరు జిల్లా వేలమూరు వెంకటరత్నమ్మ, కళలూరు గ్రామం. నెల్లూరు జిల్లా, సక్కిరాల సుబ్రహ్మణ్యం, విజవలూరు, నెల్లూరు జిల్లా, వి. గురుమూర్తి, మెయిన్ ప్రీయూనివర్సిటీ కాలేజి, చెంగుపూరు, వి. వెంకటరామ శాస్త్రి, తెలుగు పండిట్, కొత్తేవ కోన (తలా 1-00)

రు 1-00 కన్నా తక్కువ పంపిన ఒకరు 0-85

## స్వతంత్ర శాసనసభ్యులకు కాంగ్రెస్‌లో ప్రవేశం శూన్యం

### పార్లమెంటరీబోర్డుచే దరఖాస్తుల త్రోసివేత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19: కాంగ్రెస్ శాసనసభ్యులలో తిమను చేర్చుకోవలసిందని కొందరువివిధరాష్ట్రాలకు చెందిన స్వతంత్ర శాసనసభ్యులు చేసిన అభ్యర్థనలను కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు నేడు తిరస్కరించింది. కాంగ్రెస్‌పక్షంలో చేర్చుకోవలసిందని అభ్యర్థించే స్వతంత్ర శాసనసభ్యులను ఎన్నికలముందు చేర్చుకోవటం సక్రమం కాదని పార్లమెంటరీబోర్డు అభిప్రాయపడింది.

పంజాబ్ మంత్రిమండలి నుండి శ్రీ రావుబీరేంద్రసింగ్ బర్తరఫు జరిగిన పరిస్థితులను పరిశీలించి పార్లమెంటరీబోర్డు పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ ఈ విషయంలో తీసుకున్న చర్యను ఆమోదించినట్లు తెలుస్తున్నది.

వచ్చేనెల రెండవవారానికి వివిధ రాష్ట్రాల కాంగ్రెస్ ఎన్నికల సంఘాలు కాంగ్రెస్ అభ్యర్థిత్వానికి దరఖాస్తు చేసినవారి పూర్తి జాబితాలను కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించగలవని తెలుస్తున్నది.

వచ్చేనెల చివరివారంలో కేంద్ర ఎన్నికలసంఘం సమావేశమౌతుంది.

## అనంతపురంలో ఆస్తిపన్నులు

### కొత్తరేట్లు వసూలు

### కోర్టుచే నిలువుదల

(స్వకీయ విలేఖరి)

అనంతపురం, సెప్టెంబరు 16: అనంతపురంలో ఇండ్లపై అయిదేళ్ళకొకసారి మార్పుచేసే పన్ను రేట్లు ఈదఫా చాలా హెచ్చుగా జరిగిందని, అక్రమంగావుందని, కిమ్మగు కలడం సరిగా జరగలేదని, కొత్తరేట్లు వసూలు నిలుపుచేయాలని శ్రీయుతులు డి. హెచ్. వంకోబారావు, జి. శ్రీరాములు, హెచ్. యల్. నారాయణరావు ప్రభృతులు జిల్లాకోర్టులో దావా వేశారు. శ్రీయుతులు పాణ్యం వెంకటరమణశాస్త్రులు, వేములపాడు రామచంద్రరావు ప్రభృతులు పౌగులపరంగా వాదించారు. వాదనలువిని కొత్తరేట్లలో పన్నుల వసూలును నిలుపుచేస్తూ తాత్కాలిక ఉత్తరువులను కోర్టువారు జారీచేశారు. విచారణ సావధానంగా తర్వాత జరుగుతుంది.

## తెక్కలిలో అగ్నిప్రమాదం

### 41 ఇళ్లు దగ్ధం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 18: శ్రీకాకుళముజిల్లా, తెక్కలిలో ఈ నెల 18 వ తేదీన అగ్నిప్రమాదము సంభవించి దాదాపు 40 ఇళ్లు దగ్ధమయినట్లు ఇక్కడికి అందిన వర్తమానముద్వారా తెలుస్తున్నది. నష్టము రు. 15 వేల వరకు వుండవచ్చని అంచనా.

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ జి. లచ్చన్న ఆ గ్రామానికివెళ్లి వంటనే సహాయ కార్యక్రమానికి పూనుకోవలసిందిగా కలెక్టరును కోరారు.

## దత్తాత్రేయప్రసాద్ మృతి

హైదరాబాదు, సెప్టెంబరు 20: శ్రీ దత్తాత్రేయప్రసాద్, ప్రముఖ ఆర్య సమాజ్ నాయకుడు నిన్న సాయంత్రము ఉస్మానియా ఆస్పత్రిలో గుండెపోటు వచ్చి మరణించారు. వీరి అంత్యక్రియలకు అనేకమంది హాజరు అయ్యారు.

## హిందీతోపాటు ఆన్న దేశ భాషల అభివృద్ధికి కృషి

### తిరుపతి అఖిలభారత హిందీ ఉపాధ్యాయ విద్వద్గోష్ఠిలో వివరణ

తిరుపతి, సెప్టెంబరు 20: భారత ప్రభుత్వ విద్యాశాఖలో హిందీవిభాగం అదనపు సెక్రటరీ శ్రీ ఎం. ఎన్. సింగ్ నిన్న సాయంకాలం ఇక్కడ ప్రారంభమైన అఖిలభారత హిందీ ఉపాధ్యాయుల గోష్ఠిలో ప్రసంగిస్తూ హిందీభాష, దేశంలో అభివృద్ధి చెందవలసిన 14 జాతీయ భాషలలో ఒక భాషగా వుండకానీ, ఇతరభాషలను అణచివేసేది, కేదా, జాతిస్థానాన్ని ఆక్రమించేదిమాత్రం కాదన్నారు.

భారత ప్రభుత్వానికి సంబంధించి వంతిపనులకు, ప్రతిభాష అభివృద్ధికి ప్రోత్సాహాన్ని సమానంగా పొందగలదని కూడా శ్రీ సింగ్ హామీ ఇచ్చారు.

పదిగోజులుపరిగే ఈ గోష్ఠి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆధ్వర్యాన జరుగుతున్నది, వివిధరాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలనుంచి వచ్చిన ఉపాధ్యాయ ప్రతినిధులు 47 మంది రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన విద్యాశాఖ ఉద్యోగులు కూడా ఈ గోష్ఠికి హాజరైనారు. కేంద్ర విద్యాశాఖ ఏర్పాటుచేసిన ఈ గోష్ఠికి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ శ్రీ ఎస్. గోవిందరాజులు వాయిదా అధ్యక్షతవహించారు.

హిందీని అధికారభాషగా చేయవలసిన రాజ్యాంగ బద్ధమైన బాధ్యత భారతి ప్రభుత్వంమీద కలదని, ఇతర జాతీయ భాషలకు నష్టం కలగకుండా, ఉత్తమంగా ఈ బాధ్యత నిర్వహణకు కేంద్రం యోచిస్తున్నదని కూడా శ్రీ సింగ్ తన ప్రసంగంలో అన్నారు. ఇలా అధికారభాషను గురించి ఎదుర్కొన్న సమస్యలన్నింటిని, వివిధ ఉపసంఘాలద్వారా ఈ గోష్ఠిలో సమగ్రంగా చర్చించాలని కోరారు.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం హిందీశాఖ ప్రధాన అధ్యాపకులు డాక్టర్ బి. పి. సింగ్, అహ్వానసంఘ కార్యదర్శిగా ప్రతినిధులకు స్వాగతం చెబుతూ హిందీభాష అభివృద్ధివల్ల ఇతరప్రాంతీయ భాషలను అణచివేయగలరని, ఉత్తరాదివారిది దేశం మొత్తం మీద పైచేయి కావలదని భావించడం తగదన్నారు. దక్షిణాదివారు మేధావంతులని, పెక్కుభాషలను సులభంగా నేర్వగలరని, కాశీలోను, తదితర ఉత్తరాది విశ్వవిద్యాలయాలలో ప్రథమ తరగతిలో ఉత్తీర్ణులౌతూ, బంగారు పతకాలను గెలుచుకుంటున్నది కూడా దక్షిణాదివారేనని వివరించారు. హిందీని గురించి అనుమానాలు, భయాందోళనలకు మూలకారణం, "మన దృక్పథంలోనో, మనం ఈ పథకాన్ని అమలు జరుపుతున్న తీరులోనో కలదేమో" నని కూడా చెప్పారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో వివిధభాషలను, అందులోను హిందీని ప్రోత్సహిస్తున్నారని, ప్రధానభాష, ద్వితీయభాషగా మాత్రమేకాక, పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులో ప్రత్యేకభాషగా కూడా హిందీబోధన చేస్తున్నారన్నారు.

హిందీభాష కూట్లాడని ప్రాంతాలలోని హిందీ ఉపాధ్యాయులు, హిందీ భాష కూట్లాడేవారితోను, హిందీ ప్రాంతాల ఉపాధ్యాయులు, విద్యార్థి కారులతోను సన్నిహిత సంబంధాన్ని నెలకొల్పు కొనడానికి ఉద్దేశించిన గోష్ఠులలో ఇది 81 వది. తృతీయ ప్రణాళికకింద హిందీ భాషావ్యాప్తికి, అభివృద్ధికి ఉద్దేశించిన పథకంలో అంతర్భాగంగా ఇవి జరుగుతున్నాయి. హిందీ ఉపాధ్యాయులు హిందీబోధనా పద్ధతులు, ప్రమాణాలు, సాహిత్యాభివృద్ధి పద్ధతులు తెలుసుకొనడానికి వీటి కలిగించే ఈ గోష్ఠులు ఇంతవరకు గ్వాలియర్, పూట్నా, ఉదయపూర్, వారణాసి, మద్రాసు, తిరువేంద్రం, మైసూరులలో జరిగాయి.

## కటాంగాపై దాడికి కాంగో సేన సిద్ధం

### ప్రధాని అడాలా హెచ్చరిక

### కామినా విమానస్థావరం కొంత షోంబేసేనల వశం: ఎలిజబెత్‌విల్లినుంచి సమితి కార్యస్థానం మార్పు

లియోపాల్డ్‌విల్లే, సెప్టెంబరు 19: కటంగాలో దెబ్బకు దెబ్బ తీయడానికి కాంగోసైన్యం సిద్ధంగా వున్నదని కాంగో ప్రధాని శ్రీ సైరిల్లే అడాలా నేటి రాత్రి రేడియోలో ప్రసంగిస్తూ తెలిపారు. కటాంగాలో నివసిస్తున్న కాంగోపౌరులు ప్రభుత్వపిలుపునకై వేచివుండాలని కోరారు.

హామర్ షెల్డ్ విషాద మరణంగురించి ప్రస్తావిస్తూ "కొందరికి రాగి తునకలు, ఒక గ్రాం బరువుగల యురేనియం, చాలా విలువయినవి - మనిషి ప్రాణం కంటె! అటువంటి వర్గాల కుతంత్రాలకు బలి అయ్యారు శ్రీ హామర్ షెల్డ్" అన్నారు. కటంగాసైన్యానికి అండగా వుండటంలో రొడీషియన్, బ్రిటిష్, దక్షిణాఫ్రికా, శ్వేతజాతీయులు తమ జాతి విచక్షణ ఆశయాలకు భిన్నంగా వ్యవహరించటం లేదా? అని ప్రశ్నించారు.

### కామినా పతనం

ఉత్తర కటంగాలోని కామినా స్థావరంపై మూడురోజులుగా కటంగా సైన్యం, ఏ వేలమంది ఆటవికులు, అతి భీకరమయిన దాడులు జరిపిన ఫలితంగా అక్కడివున్న 800 మంది గూర్ఖాలు, కొద్దిమంది స్వీడిష్ సైనికులు, లొంగిపోవలసి వచ్చిందని న్యూయార్కులో సమితి ప్రతినిధి ఒకరు చెప్పారు. అయితే స్థావరం పూర్తిగా కటంగావశం కాలేదని, సమితి సైనికులు కీలక స్థానాల రక్షణకుగాను పెనక్కి తగ్గవలసి వచ్చిందని చెప్పారు. కటంగాసైన్యం మాత్రం కామినా స్థావరం పూర్తిగా తమ అధీనమయిందని ప్రకటించింది. ఇది సమితికి కాంగోలోవున్న పెద్ద స్థావరాలలో రెండవది. జాదోత్ విల్లే పావరం ఇది వరకే కటంగా అధీనమైపోయింది.

కామినాకు రెండు రవాణా విమానాలను పంపామని లియోపాల్డ్ విల్లేలో సిగ్నల్ ఆఫీసరు తెలియజేశారు.

జాదత్ విల్లే, కామినా స్థావరాలు పడిపోవటంతో ఇక సమితి లొంగక తప్పదని కటంగా వర్గాలు భావిస్తున్నాయి.

కటంగాలో పరిస్థితి సర్దుబాటు చేయడానికి తోడ్పడే నిమిత్తం ఎలిజబెత్‌విల్లేలో సమితి ప్రతినిధిగా వున్న ఒబ్రెన్‌ను ఉపసంహరించడానికి సమితి సుముఖంగానే వుందని నమ్మకమైన వర్గాలవారు నేడు లియోపాల్డ్ విల్లేలో చెప్పారు. కటంగాలో ఇది వరకు సమితి ప్రతినిధిగా వుండిన జార్జి డ్యుమాంటెట్ లియోపాల్డ్‌విల్లే వచ్చారని తెలిసింది. ఈయన కటంగా మంత్రి ముంగాతో చాలా దోస్తీగా వుండేవారు.

### సమితి భవనం ఖాళీ: నగరం వెలుపల స్థావరం

ఎలిజబెత్‌విల్లేలో సమితి కార్యాలయ భవనంపై గత రాత్రి 5 గంటల సేపు కటంగాసేన దాడిచేసింది. పోస్టు విభాగం, ఒక ఇటాలియన్, ఆస్పత్రి ఆక్రమించుకున్నాయి. దానితో సమితి అధీనం ఖాళీచేసి పూర్తిబయట కార్యాలయం ఏర్పరచుకుంది. 5 గురు సమితి సిబ్బంది కటంగా సైన్యం చేతుల్లో చిక్కిపోయారు.

కటంగా జెట్ విమానదాడిలో 4 గురు భారత సైనికులు మరణించారు. వీరు జాదత్ విల్లేలో ఐరిష్ సైనికుల రక్షణకై వెడుతుండగా ఈ సంఘటన జరిగింది. ఐరిష్ సైనికులలో 17 మంది చనిపోయారని, 48 మంది గాయపడారని కటంగా సమాచారశాఖ ప్రకటించింది.

ఎలిజబెత్ విల్లేలో పోస్టాఫీసుపై దాడులు జరిగాయి. ఇళ్ళపై నుంచి కూడా కాల్పులు చేశారు. అల్బర్టువిల్లే సమితి సైన్యం అధీనంలోనే వున్నది. వీధులలో సైనికులు గస్తీ తిరుగుతున్నారు. అరగంటసేపు మాత్రం కటంగా సేనలతో పోగ జరిగి తిరువాతి ప్రశాంతత నెలకొన్నది.

కామినా విమాన స్థావరంపద్ద ఒక సమితి రవాణా విమానంపై ఫ్రెంచి పోగా జెట్ విమానం దాడి జరిపిన ఫలితంగా అది వెనుకకు మరలవలసివచ్చింది. ఇకనుంచి సమితి విమానాలు రాత్రిపూట మాత్రమే విమానాశ్రయాన్ని ఉపయోగించుకుంటూ వుంటాయి.

నిన్న ఎలిజబెత్ విల్లే పోస్టాఫీసుపై కటంగా సేనలు మూడుగంటలసేపు భీషణమైన దాడులు జరిపాయి. భారత సైనిక పటాలాలు ఆత్మరక్షణ చేసుకున్నాయి. ఫ్రెంచి కాన్సులేట్ కిటికీలకాల్పులకు చాలా దెబ్బతిన్నది. కటంగా రేడియో కేంద్రాలు రెండు, పోస్టాఫీసు సమితి అధీనంలోనే వున్నందున కటంగాకు బయటి ప్రపంచంతో సంబంధం ఇంకా ఏర్పడలేదు. కటంగా ప్రభుత్వ రేడియో మాత్రం నగరం వెలుపల ఎక్కడో వుండి పనిచేస్తున్నది. ఘర్షణలేని ప్రాంతాలలో మామూలుగా ఎవరి పనులువారు చేసుకోవాలని కటంగా ప్రభుత్వం నేడు విజ్ఞప్తి చేసింది.

కాపాడేవారిని వీధులలో హింసిస్తున్నారు. పట్టుకు ఎక్కడికోలా కొట్టుకుపోతున్నారు. వచ్చే కొద్దిరోజులలో తిరిగి సంఘర్షణలు చెలరేగవచ్చని యూరోపియన్లు భయపడుతున్నారు. అయితే రొడీషియా బెల్జియంవర్గం అనేక అవరోధాలతో కూడివున్నందున వల్లేదలచలేదు.

ఎలిజబెత్ విల్లేలో హైకమీషనరుగ

(4 వ పేజీ చూడుడు)


ఇంక్ అనకండి...

క్వింక్‌ను అని అడగండి!

క్వింక్ ఒక్కటే పార్కర్-X ను గరిగియున్న విరాంపేమో! వైవా శుభ్రపరచి, కాపాడును.

చెలపార్క్ కంపెనీ లిమిటెడ్

ఇ. ఎస్. పటవాలా, బొంబాయి-27 (ఇండియా)




స్టాకిస్టులు:

మెసర్సు. జామోదర్ & కో., 113, సైనియప్ప నాయకన్ వీధి, మద్రాసు-3.

మెసర్సు. సౌరాష్ట్ర మెడికల్ స్టోర్స్, 14/342, మిల్ రోడ్డు, కోయంబత్తూరు.




ఆంధ్ర, కేరళ, మైసూరు రాష్ట్రములకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

హెచ్. ఆర్. ప్రేడింగ్ కంపెనీ,
170. సుభాష్‌చంద్రబోస్‌రోడ్. మద్రాసు-1.



రు. 6 కే రిస్టువాచీ!

15 జాయ్యలున్న రిస్టువాచీలు 5 సంవత్సరాల గ్యారంటీ గలవి. కొయిన్ పడ్డవి రు. 6/- లకే వస్తుంది.

పోస్టేజి అదనం. ఇంగ్లీషులో పెద్ద అక్షరాలలో మీ అడ్రసు వ్రాయండి:

SWISS WATCH Suppliers,
(A.P.M) Faridabad. (Punjab.)

ఉచితము 'కాశ్మీరపుసౌందర్యము' 6 గజములచేత వీరవాంతగ్గించబడిన ధరకు పొందండి. ఒక్క సీర రూ. 8. (పూర్వపు ధర రూ 12) కెండువీరలురూ. 15. మూడుసీరలు రూ 21 (పోస్టేజి లోపే) 3 సీరలుకొనువారికి కొత్త సంవత్సరపుదైరీపట్టు జాకెట్‌గుడ్డ ఉచితం

SATISH & CO (A.P.M)
Jama Masjid, Delhi-6.

మీ కారులో

ఎలక్ట్రికల్ సిస్టం

సరిలేకపోతే చూదాంలే అని

బిగించకండి

బ్యాటరీ, డైనమో, స్టార్టర్, జనరేటర్ — ఇవన్నీ పరీక్ష చేయించి లోపాలుంటే సరిచేయించండి.... ఆర్మేచర్ రివైండ్ చేయించండి.... మీ కారు ఎక్కడా లోనంలేకుండా తురుగ్గా పనిచేసే పద్ధతిలోవిధంగా ఉండేలా చూసుకోండి.




మెడ్రాస్ ఆటో సర్వీస్

మోటారుకార్లలో ఎలక్ట్రికల్ భాగాలను, హీటింగ్ సిస్టమ్ భాగాలను శుభ్రపరచి వాడుచేయడంలో ప్రావీణ్యంగల సంస్థ.

మెడ్రాస్ ఆటో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ TVS

(టివిఎస్ విభాగం) మద్రాసు - బెంగుళూరు

## గంటల పంచాంగం

శ్రీ ప్లవనామ సం॥ భాద్రపద శు॥ ఏకాదశి 1961 సం॥ సెప్టెంబరు 21 గురువారం
శు॥ ఏకాదశి ఉ. 6-23; ద్వాదశి రా. 3-16; శ్రవణం సా. 5-33; వర్జ్యం రా. 9-9 ల 10-35 కు;
శు॥ త్రయోదశి సెప్టెంబరు 22 శుక్రవారం శు॥ త్రయోదశి రా. 11-55; ధనిష్ఠ ప. 3-4; వర్జ్యం రా. 9-28 ల 10-54 కు.

ఆంధ్రపత్రిక

ఒదులేయని యొనరించిన
పరవర యుత్రియము తన మనంబున కగు దా
నాదులకు నవి సేయుటకు
పరాయణము పరమధర్మ పథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ ప్లవనామ సం॥ భాద్రపద శు॥ దశమి
గురువారం

## సాంకేతిక సప్తాహం

సాంకేతిక శిక్షణ సప్తాహం దేశంలో ఇప్పుడు జరుగుతున్నది. సెప్టెంబరు 17 న ఇది మొదలైంది. 27 దాకా జరుగుతుంది. దేశంలో సాంకేతికమైన శిక్షణ పొందిన వారి అవసరం అధికం అవుతూ వుండడం చేత ప్రస్తుతం, అవసరాలకు తగినట్లుగా సాంకేతికమైన మంది బలం లేకపోవడం చేత, ఈ రకమైన శిక్షణ అవసరాన్ని ప్రజలదృష్టికి, పారిశ్రామికుల దృష్టికి తీసుకువచ్చే నిమిత్తం ఈ ఉత్సవాలు ఏర్పాటు చేయబడినాయి. అయితే, ఈ ఉత్సవాలను జరిపించడానికి పూనుకున్నవారు ఒక్క విషయాన్ని గమనించినట్లు కన్పించడంలేదు. దేశంలో సాంకేతిక విద్యలను అభ్యసించడానికి కొన్ని ముఖ్యమైన అడ్డంకులు విద్యార్థులను, విద్యార్థులతల్లిదండ్రులను, ఇతరులను కూడా ఎదుర్కొంటున్నాయి. (1) సాంకేతిక విద్య అన్నది డబ్బుతో కూడిన పని కావడం. (2) సాంకేతిక శిక్షణలను ఇస్తున్న పాఠశాలలు, సంస్థలు, పల్లెలకు దూరంగా ఎక్కడో పట్టణాలలో వుండటం. (3) అన్ని రాష్ట్రాలలో పరిశ్రమలు సమతూకంలో లేకపోవడం. ఇన్నింటిలోను, డబ్బు అన్నది అతి ప్రధానమైన అడ్డుబందిగా వుంటున్నది. ఏ రకమైన సాంకేతిక విద్యకుగాని శిక్షణకుగాని, పిల్లలను పంపాలన్నా కష్టం అవుతున్నది. ఎందుచేత? అది డబ్బు అంటూ వున్నవారికి మాత్రమే అందుబాటులో వున్న విద్య అవడం చేత.

అంతేగాక ఇక్కడ ఇంకో విషయం కూడా వుంది. ఈ శిక్షణకు ఏమి, ఈ రకం విద్యలకు ఏమి ప్రజాస్వామ్య సూత్రవిరుద్ధమైన సూత్రాలు కొన్ని అనుసరించబడుతున్నాయి. ఇక్కడ వ్యక్తియొక్క తెలివితేటలు, మొదలైనవిగాక తదితరమైన సూత్రాలు ఆధారంగా గ్రహించబడుతున్నాయి. కాబట్టే, శ్రీ నందా ఫిర్యాదు చేస్తున్నట్లు గుమాస్తా ఉద్యోగాలకు దరఖాస్తులు పెట్టేవాళ్లు అధికం అయిపోతున్నారు. సాంకేతికమైన ఉద్యోగాలలో అధికంగా ఖాళీలువున్నా వాటికి అట్టే దరఖాస్తులు రావడంలేదు.

అందువల్ల ముందు ప్రభుత్వం ఈ పరిస్థితి ఇట్లా ఎందుకు వున్నదో పరిశీలన చేసుకోవలసివున్నది. అట్లా పరిశీలన చేసుకొనే పక్షంలో మనం అనుసరిస్తున్న విద్యా విధానం ఇందుకు ప్రధానమైన కారణం అని తేలుతుంది. ఇంతవరకు 10 సంవత్సరాల పాటు అభివృద్ధి సాధించినా, విద్యా విధానంలో చెప్పుకోతగిన మార్పు లేమీ రాలేదు. పైగా, దేశం అవసరాలకు అనుగుణమైనమార్పులు అంతగా ఈ రంగంలో ప్రవేశపెట్టబడుతున్నట్లు కన్పించడంలేదు. ఇంజనీరింగు కళాశాలలు, పాలిటెక్నిక్‌లు, శిక్షణ కేంద్రాలు మొదలైనవి పెట్టడం లేదాఅంటే, లేదనడానికి లేదు. అయితే, అవి జనాభాలో అధికభాగం జనానికి అందని మ్రానిపండ్ల క్రింద తయారవుతున్నాయి. ఇదే అసలు లోపం.

మనం ఏ ఏర్పాటులు చేసినా, అవి అధికభాగం జనానికి అందుబాటులో వుండేట్లు చూడాలి. అట్లా చూడనినాడు పరిస్థితులు ఇప్పుడు మన దేశంలో వున్నట్లే వుంటాయి. అంతేగాక ఇట్టి పద్ధతివల్ల దేశంలో తరతమాలు అధికం కావడం, కొత్తరకం తరతమాలు అవతరించడం కూడా జరుగుతుంది. అందువల్ల, ఈ శిక్షణ కార్యక్రమం ఎంత చొక్కగా ప్రజకు ఉపయోగ పడేట్లు చూడగల్గితే అంతమేలు దేశానికి ఒన గూడుతుంది. ఒకరకంగా ఇది పెద్ద పరిశ్రమలో పెట్టుబడి పెట్టడం వంటిదే అనుకోవాలి. సాంకేతికులు లేక బాధలు పడకంటే, ఆ సాంకేతికులను తయారుచేయడానికి సుష్ఠు అయిన, అందరికీ అందుబాటులో వుండే పథకాలను అమలు జరపడం అవసరం అని వేరే చెప్పవలసిన అవసరం లేదు.

అదీగాక, ఇప్పుడు దేశంలో సాంకేతికశిక్షణ పొందిన ఎంతమందికి మనం ఉద్యోగాలు చూపించగల్గుతున్నామో కూడా విచారించుకోవలసివుంది. ఈ శిక్షితులయిన వ్యక్తులు కావలసిన రంగాలు దేశంలో అనేకంవున్నాయి. ఎప్పటికప్పుడు ఈ సాంకేతికజ్ఞానం కల్గినవారు కొరవ అయిపోయినారనే అంటూ వుంటారు. అయినా ప్రభుత్వం ప్రకటించే లెక్కలను చూస్తే, అది ఎంతవరకు నిజమో భగవంతుడికే తెలియాలి- ఇది విదితం అవుతూ వుంటుంది. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి వారి లెక్కలను చూచినా ఇది తెలుస్తుంది. కాబట్టి ఈ దోషం ఎక్కడవుందో పరిశీలన అవసరం.

ఇప్పుడు మనవారు తృతీయ ప్రణాళికను రచించుకొని, అమలు జరపడానికి పూనుకొని వహిస్తున్నారు. ఈ ప్రణాళిక నిర్వహణకు ఎంతమంది సాంకేతిక పట్ట భద్రులు, ఎంతమంది డిప్లామా దార్లు అవసరమో లెక్కలు కూడా వేశారు. అయితే, గడిచిన ప్రణాళికలలో ఇట్టి శిక్షణను పొందినవారికి ఎంతమందికి ఉద్యోగాలు చూపించాము, ఎంతమందికి చూపించలేక పోయినాము అన్న లెక్కలు ఈ ప్రణాళికలలో ఏ కోశానా కన్పించడంలేదు. ఇట్లా చీకటి పద్ధతిలో ప్రణాళికలను రచించడం వల్ల పరిస్థితి ఏమిటో అర్థం కాకుండా పోతున్నది. దేశంలో సైన్సు డిగ్రీలను పుచ్చుకున్నవారు ఎంతమందిగుమాస్తాఉద్యోగాలు చేస్తున్నారు? వారు అట్లాచేయడానికి కారణం ఏమిటి? ముఖ్యమైన విషయాలను గురించి పరిశీలన జరుగుతున్నట్లే కన్పించడంలేదు. ఇది ఇట్లా వున్నందువల్ల తేలుతున్న దేమంటే, సాంకేతిక ఉద్యోగాలు చెయ్యడానికి యోగ్యమైన ప్రత్యేక కులం ఏదో ఒకటి క్రొత్తగా అవతరిస్తున్నదేమోనని అనుకోవలసివస్తున్నది. లేకపోతే, సైన్సులో పరీక్షలు ఇచ్చి కూడా గుమాస్తా గిరికి తాపత్రయం చెందవలసిన అవసరం అట్టి డిగ్రీ దారులకు కల్గదు. అందువల్లనే సాంకేతికమైన ఉద్యోగాలు ఖాళీగావున్నా, గుమాస్తా గిరికి ఎక్కువ దరఖాస్తులు రావడం జరుగుతున్న దేమో ననికూడ అనిపిస్తున్నది. ఈ పరిస్థితిముందు చక్కపడితేనేగాని, సాంకేతిక శిక్షణ కార్యక్రమాలు, సాంకేతిక విద్యాకార్యక్రమాలు జయప్రదం కావు.

## కాంగో సేనల సంసిద్ధత

(8 వ పేజీ తరువాయి)

నియమింపబడిన లుమంబిస్టు డిప్యూటీ జోషెఫ్-జేవిడ్ పన్ నేడు తోటి అధికారులతో సహా లియోపాల్డ్ విల్లీకి తిరిగి వచ్చారు. అసలు నగరంలోనే ప్రవేశింద లేకపోయామని, వున్న కాన్సెప్టు ఎలిజబెత్ విల్లీ విమానాశ్రయంలోనే గడిపి వచ్చామని ఆయన చెప్పారు.

### సమితికి జెట్ విమానాలు

బెల్జియం చోదకుని అధీనంలోవున్న కటంగా జెట్ విమానాన్ని కూల్చివేసేందుకు ఒక ఆఫ్రికన్ దేశానికి చెందిన మూడు జెట్ విమానాలను సమితి త్వరలో పొందబోతున్నదని తెలిసింది. ఈ కటంగా జెట్ విమానమే మొన్న సమితి ప్రతినిధి ఓబ్రెన్, తదితర అధికారుల పరిసరాలలో కాల్పులు జరిపింది. హామర్షెల్డ్ మరణ సంఘటనలో దీనిపాత్ర సరించి దర్యాప్తు చేస్తున్నారు.

ఇది ఇలావుండగా అటు న్యూయార్కులోని సమితి ప్రధాన కార్యస్థానం పద్దు ఆసియా-ఆఫ్రికా వర్గాల వారు కటంగాలో సమితి సేనల్ని గురించి ఆందోళన చెందుతున్నారు. సమితి రాజకీయ ధోరణి ఎలా మారనున్నదో అని భయపడుతున్నారు. రొడీషియా బహిరంగంగానే పోంచేసు బలపరుస్తున్నది. దానితో హుషారెక్కిన పోంచే, ఆఫ్రికా విదేశీ కిరాయి సైన్యం, మరింత ఉద్ధృతంగా సమితిపై యుద్ధం సాగించవచ్చని తలపోస్తున్నారు

### అమెరికా ధోరణి

పైగా అమెరికన్ పత్రికలలోకూడా సమితిసైన్యంపట్ల ప్రశంసలు, సానుభూతి ఏమీకనబడటం లేదు. వచ్చిన వార్తను వచ్చినట్లుగా అసామాన్యంగా ప్రచురిస్తున్నారు. అదీగాక ప్రజాభిప్రాయం తటస్థంగా వున్నట్లు కనుపిస్తున్నది. సెనేటరు డాడ్ వంటి మిత్రవాదులు అదొలా ప్రభుత్వంలో కమ్యూనిస్టులు దూరారని ప్రచారం సాగిస్తున్నారు.

సెప్టెంబరు 16 రాత్రి ఆల్బర్టు విల్లీలో ఒకసమితి ఆస్పత్రిపై కటంగా సేన జరిపినదాడిని గూర్చి సైన్యాధ్రిప్తి కొట్టింది. మూడు కటంగా జీపులు ధ్వంసమైనాయి.

### రొడీషియా సేనల సంచలనం

కటంగా సరిహద్దు పొడవునా, రొడీషియన్ సేనల సంచలనం ప్రారంభిస్తుయింది. రువాండా - ఉరుండీలోని బెల్జియం గాలిసమ్మటం దళాలకు తగు హెచ్చరికలు అందాయి. బెల్జియన్ ప్రాణాలు కాపాడేందుకు కటంగాలో దోక్యం చేసుకోవలసి రావచ్చని వీరికి సూచనప్రాయంగా తెలియజేయబడిన పని సమితివర్గాలవారు లియోపాల్డ్ విల్లీలో తెలియజేశారు.

ఇంతకూ ఇదంతా యుద్ధవిరమణకు పప్పుకుని, కటంగాలో యథాస్థితిని కాపాడేందుకు, సమితిని చెదరగొట్టడమేనని పరిశీలకుల భావం.

### బ్రిటన్ షరతు

బ్రిటిష్ విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ లాన్స్‌డౌన్ నేడు అనుకోకుండా లియోపాల్డ్ విల్లీకి వచ్చారు. కటంగాలో యుద్ధవిరమణకు సమితి సప్పకుంటే ఊగాండామీదుగా సమితి విమానాలు ఎగరనిస్తామని బ్రిటన్ తెలిపిందట.

సంబ్యాల, సెప్టెంబరు 17: కర్నూలుజిల్లా కాంగ్రెసు కార్యకర్తల శిక్షణ శిబిరం అక్టోబరు 11 నుంచి 17 వ తేదీ వరకు నిర్వహిస్తారని, శిక్షణపొందేవారికి ఈ చిత్రభోజన వసతి వుంటుందని జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీనివర్తి వెంకటసుబ్బయ్య ప్రకటించారు.

అవతరిస్తున్న దేమోనని అనుకోవలసివస్తున్నది. లేకపోతే, సైన్సులో పరీక్షలు ఇచ్చి కూడా గుమాస్తా గిరికి తాపత్రయం చెందవలసిన అవసరం అట్టి డిగ్రీ దారులకు కల్గదు. అందువల్లనే సాంకేతికమైన ఉద్యోగాలు ఖాళీగావున్నా, గుమాస్తా గిరికి ఎక్కువ దరఖాస్తులు రావడం జరుగుతున్న దేమో ననికూడ అనిపిస్తున్నది. ఈ పరిస్థితిముందు చక్కపడితేనేగాని, సాంకేతిక శిక్షణ కార్యక్రమాలు, సాంకేతిక విద్యాకార్యక్రమాలు జయప్రదం కావు.

## మద్రాస్ హైకోర్టు కొత్త న్యాయమూర్తులు

మద్రాసు, సెప్టెంబర్ 18: జిల్లా జడ్జీలు శ్రీ ఆర్. సదాశివం, శ్రీ జె. ఎస్. వెంకట్రామన్‌లను రాష్ట్రపతి మద్రాసు హైకోర్టులో శాశ్వతన్యాయమూర్తులుగా నియమించారు.

శ్రీ ఆర్. సదాశివం.

శ్రీ జె. ఎస్. వెంకట్రామన్

మద్రాసు హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియుక్తులైన శ్రీ ఆర్. సదాశివం 1910 మే 28 న రిటైర్డు జిల్లాజడ్జి శ్రీ ఎ. వి. రత్నవేలు పిళ్లకి జన్మించారు. 1932 లో ప్రథమ శ్రేణిలో బి. యల్, ప్యాసయిన తరువాత పర. టి. ముత్తుస్వామి అయ్యర్ ఉపకారవేతనముతో యం. యల్. చదవి క్రిమినల్ లాలో ప్రతిభతో పుత్తీర్లులయ్యారు. శ్రీ వి. యల్. ఎతిరాజు దగ్గర అప్రెంటిస్ అయి 1942 వరకు న్యాయవాదవృత్తి నవలంబించారు. ఆ సంవత్సరమే జిల్లా మునసబుగా నియమించబడి కొంతకాలము అదనపు సిటీసివిల్ జడ్జిగా పనిచేశారు. 1954 దక్షిణ ఆర్కాట్ సెషన్సు జడ్జిగా నియుక్తులై 1957 లో ఛీఫ్ ప్రెసిడెన్సీ మాజిస్ట్రేట్ అయ్యారు. ఇటీవల వీరిని కోయంబత్తూరు (రు100 లు) దొంగనోట్ల చేరవిచారణకు అదనపు సెషన్సుజడ్జిగా నియమించివున్నారు.

శ్రీ జె. ఎస్. వెంకట్రామన్ ఐ. సి. ఎస్ కూడా మద్రాసు హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియుక్తులైనారు. వీరు 1913 జనవరి 25 న పుట్టారు. పరశువాకములోని సి.ఆర్.సి. ఉన్నత పాఠశాలలో, పచ్చయప్పకళాశాల, ప్రసిడెన్సీ కళాశాలల్లో విద్యాభ్యాసము చేసి గణితములో ఆనర్సుడిగ్రీ పొంది 1935 లో ఐ. సి. ఎస్. లో చేరారు. మొదట గుంటూరులో అసిస్టెంటు కలెక్టరుగా పనిచేసి తరువాత సబ్‌కలెక్టరుగా ప్రమోటు అయినారు. తరువాత న్యాయశాఖలో చేరి మాజీ న్యాయమూర్తి శ్రీ పి. రాజగోపాలన్ దగ్గర శిక్షణ పొందారు. కొంతకాలము మధురలో సిటీ మాజిస్ట్రేటుగను, దక్షిణాది జిల్లాల్లో జిల్లా జడ్జిగా పనిచేసి రాష్ట్ర రవాణా అప్పీలు, విక్రయం పన్ను అప్పీలు ట్రిబ్యునల్‌గా పని చేశారు.

## చిత్తూరుజిల్లా మెట్ట తాలూకాల్లో దుర్భిక్షం

### తక్షణ సహాయానికి జిల్లాకాంగ్రెసు విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

చిత్తూరు, సెప్టెంబరు 19: చిత్తూరు జిల్లాలోని మెట్టతాలూకాలైన చిత్తూరు పలమనేరు, కుప్పం, పుంగనూరు, మదనపల్లి, వాయల్పాడు తాలూకాలలో, వర్షాభావంవల్ల వేరుశెనగ, జొన్న, రాగి, వరిగ రాగి పంటలన్నీ దెబ్బతిని దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడినందున, ప్రభుత్వం వెంటనే కరువు నివారణ చర్యలు తీసుకోవాలని చిత్తూరు జిల్లా కాంగ్రెసు సాధారణ సభ్యులు విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు.

గంజికేంద్రాలు, చౌకడిపోలు ప్రతి గ్రామంలోను పెట్టించి, అవి సక్రమంగా నడిచేటట్టు చూడాలని, స్వచ్ఛంద సాయకులీల జీవనోపాధికిగాను రోడ్డు పనులు, మైనర్ ఇరిగేషనులు, ఇతరమరమ్మత్తు పనులు ప్రారంభించాలని కూడా వీరు సూచించారు. ఇప్పుడు వర్షాలు పరిసినా ప్రయోజనంవుండదు కనక 70-71 ఫసలీకి పూర్తి రిమిషను ఇవ్వాలని, రైతులు పాతిఅప్పులు వసూలు చేయరాదని, పశుగ్రాసాన్ని చౌకధరకు సప్లయి చేయాలని, కొత్తబావుల త్రవ్వకానికి, పాతబావులు లోతు చేయడానికి సబ్సిడీలు మంజూరు చేయించాలనికూడా కోరారు.

శ్రీ పొలకల పరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో చిత్తూరులో ప్రచారశిబిరం ఏర్పాటుకు అవసరమైన అధికారాన్ని జిల్లా కార్యవర్గానికి ఇచ్చారు.

చిత్తూరు జిల్లాలో కెల్లంముఖ్యమైన వ్యాపారపుపంట. అయితే దానికిప్పుడు ధరలేక, అమ్ముడుపోక పరుకు నిల్వపడి రైతులు కష్టపడుతున్నారు. ఈ పరిస్థితిని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పరిశీలించి, ఎగుమతులు కల్పించి, గిటింపుధర లభించేటట్టు చూడాలని కూడా ఈ సభవారు తీర్మానించారు. అదీకాక, మద్రాసు రాష్ట్రంలోలేని కొనుగోలు పన్నును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీనిమీద విధించింది. దీనినిగురించి ఎంతగా రాయబారాలు జరిపినా ప్రభుత్వం పట్టించుకొనడంలేదని, ఇకనైనా ఈ పరిశీలను కుటేర పరిశీలనుగా నిర్ణయించి, కొనుగోలుపన్ను రద్దుచేయాలని విజ్ఞప్తి చేశారు.

చిత్తూరులోని జిల్లా ఆసుపత్రిలో రోగులను శ్రద్ధగా చూడడంలేదని, మందులులేవని, చీటీలువ్రాసి, రోగులను మందులకొట్లకు పంపుతున్నారని, వారి నిర్లక్ష్యస్థితివల్ల సామాన్య ప్రజానీకం నానాబాధలు అనుభవిస్తున్నదని, కనక ప్రభుత్వం తక్షణం తగుచర్య తీసుకొని, ఆసుపత్రిలోని లోపాలను తొలగించి, ప్రజలకు వైద్య సౌకర్యాలు కలిగించాలని కూడా ఈ సభవారు తీర్మానించారు.

### కృశ్చేవ్‌తో ఆఫ్ఘన్ ప్రధాని చర్చలు

మాస్కో, సెప్టెంబర్ 18: ఆఫ్ఘనిస్తాన్ ప్రధాని సర్దార్ మహమ్మద్ నయీమ్ నేడు క్రెమ్లిన్‌లో సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ కలుసుకొన్నారు.

ఉభయదేశాలకూ ఆసక్తిగల అంతర్జాతీయ సమస్యలపై ఒకరిఅభిప్రాయాలను ఒకరు తెలుసుకొనటానికి ఈసమావేశం ఉపకరించిందని సోవియట్ వార్తాసంస్థ ప్రకటించింది.

## హంగరీలో తిరిగి రాజకీయ కల్లోలం

### మ్యానిక్ పదవీచ్యుతి: ప్రధానిగా పార్టీ నాయకుడు కాదర్

హంగరీలో యానోస్ కాదార్ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంతోపాటు ఫెరెన్స్ మ్యానిక్ ని ప్రధాని పదవినుంచి తొలగించి ఆపదవిని కూడా తానే తీసుకొన్నాడు. అంటే కాదార్ మళ్ళీ హంగరీలో పార్టీ, ప్రభుత్వ నాయకత్వాలు రెండింటిని గుప్పెట్లో పెట్టుకున్నాడన్నమాట.

1958 జనవరిలో మ్యానిక్ కి ఇచ్చిన ప్రధానమంత్రి పదవిని తిరిగి తానే తీసుకోవటంద్వారా కాదార్ కమ్యూనిస్టు నాయకులు అందరిలాగానే వ్యవహరించాడు. తన ప్రాణాన్నే హరుడు, తాను ప్రధాని కావటానికి కారకుడూ అయిన సోవియట్ ప్రధాని కృశ్చేవ్, తూర్పు జర్మనీ కమ్యూనిస్టు అధినేత వాల్టర్ ఉల్బ్రిక్, చెకోస్లావాకియా అధినేత ఆంటోనిన్ నొవోత్నీ రుమేనియా అధిపతి జార్జి జార్జియూ - డెజ్ - అందరూ పార్టీ, ప్రభుత్వ అధికారాలు రెండింటిని చేతిపట్టుకొని ఉన్నవారే.

1956 నుంచి హంగరీలో ఎడురు లేకుండా అధికారం చెలాయిస్తున్న కాదార్ కి ఇప్పుడు ప్రధానమంత్రి పదవినికూడా చేతికి తీసుకున్నందువల్ల అదనంగా వచ్చేదేమీ లేదు. హంగేరియన్ స్వాతంత్ర్య పోరాటాన్ని సోవియట్ టాంకులు, సైన్యాల సహాయంతో అణచి వేసినందుకు ప్రతిఫలంగా సోవియట్ అధినేత కాదార్ కి హంగరీని అప్పగించాడు.

వయోవృద్ధుడైన మ్యానిక్ హంగేరియన్ ప్రధానిగా ఉన్నా కాదార్ చెప్పుచేతల్లో ఉండవలసినవాడే. సెప్టెంబరు 13 న జరిగిన ఈ మార్పువల్ల కలగబోయే ఒక ఫలితం ప్రభుత్వాధినేతల ప్రతి అంతర్జాతీయ సమావేశానికీ కాదారే హంగరీ ప్రతినిధిగా హాజరు కావచ్చును.

75-సంవత్సరాల మ్యానిక్ - స్వీయ తిరకాసు "విప్లవ సిద్ధాంతి". ఒకప్పుడు సోవియట్ రహస్య పోలీసు దళంలో ఉన్నవాడికాడు. ఇప్పుడు కాదార్ మంత్రిమండలిలో స్టేట్ మినిస్టరుగా ఉంటాడు.

సెప్టెంబరు 12 కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సమావేశంలో జరిగిన మంత్రిమండలి పునర్నిర్మాణంలో భాగమే ఈ నాయకత్వపు మార్పు. ఇటీవలి సోవియట్ చర్యలకు అనుగుణంగా హంగరీ సైనిక బలాన్ని పెంపొందింప జేయటానికి తీసుకొన్న నిర్ణయం ఫలితంగా ఈ మార్పు జరిగింది.

నిత్యావసర వస్తువుల ఉత్పత్తి లక్ష్యాలను పెంచివేసి, ఆ నిధులను సైనిక బలం పెంపొందించటానికి వినియోగించాలని పార్టీ సెంట్రల్ కమిటీ తీర్మానించింది.

గతేడాదిమంత్రి లాజోస్ చిసెజని ఫార్టీ పాలిట్ బ్యూరో ప్రత్యామ్నాయ సభ్యునిగా నియమించటం ద్వారా పార్టీ ఆయన భూమికకు ప్రాముఖ్యం పెంచటం జరిగింది.

ఈ సైనిక విస్తరణ కార్యక్రమంవల్ల విప్లవానంతరం కాదార్ అవలంబించిన విధానాలలో ముఖ్యమైన మార్పులు వచ్చినవి. 1956 విప్లవం ఫలితంగా— ప్రజల్ని కొంతవరకైనా బోనోట్టాలనే ఆలోచనతో కాదార్ ప్రజల జీవన ప్రమాణాల అభివృద్ధికి అనువైన విధానాలను అవలంబించాడు.

మంత్రి మండలిలో జరిగిన ఇతర మార్పులుకూడా కాయరీ అధికారసుస్థిరతకేనని ద్యోతక మవుతున్నది. విదేశాంగమంత్రి ఎండ్రెడికి స్థానే సమితిలో హంగరీ ప్రతినిధివర్గ నాయకుడుగా ఉంటున్న యానోస్ పీటర్ నియుక్తుడైనాడు.

చేలా బిజ్ ఫు స్థానే దేశీయాంగ మంత్రి పదవికి యానోస్‌పాల్ నియుక్తుడైనాడు. శ్రీమతి ఐలేరియా బెంక స్థానే విద్యామంత్రిగా కరోలి ఇల్కా నియమించబడినాడు.

ఉపప్రధానమంత్రుల సంఖ్య రెండు నుంచి నాలుగుకి పెంచబడింది. ఈ పదవులకు చేలా బిజ్ కూ, జెనోరాక్ జానింగ్, అంటార్ అల్పో, గ్యులా కలాయ్ నియుక్తులైనారు. సెంట్రల్ కమిటి కార్యదర్శులుగాఉన్న ఫాక్, కరోత్ కిస్‌లు ఆ పదవులనుంచి తొలగించబడినారు.

1956 విప్లవంలో అధికారంలోకి వచ్చిన ఇమ్రినాజ్ "జాతీయ కమ్యూనిస్టు" ప్రభుత్వంలో కాదార్, మ్యూనిక్‌లు ఇద్దరూ మంత్రులే. సోవియట్ యూనియన్ కోసం ఇమ్రినాజ్‌కి ద్రోహం చేసింది కాదార్. అందుకుని సోవియట్ సైన్యం 1956 నవంబరు 4 న కాదార్ ని ప్రభుత్వాధినేతగా నియమించింది. సోవియట్ సైన్యాలను ఉపసంహరించుటతో బలసింది కాదార్ తాళిగులిచ్చి అప్పటికి బాలుగురోజాలే.

విప్లవం అణచివేయబడిన తర్వాత యుగోస్లావియా రాయబార కార్యాలయంలో తలదాచుకొన్న ఇమ్రినాజ్, ఆయన సహచరులను కాదార్ ఏమీ చేయనని మాయమాటలు చెప్పి బయటకు రప్పించి అరెస్టు చేశాడు. జాజ్ పూర్తిగా కాదార్ సమ్మక్రోడానికి బలైనాడు.

తర్వాత రెండేళ్లకు కాదార్ ఉత్తరవుపై నాట్ రహస్యవిచారణ గావించబడి ఉరితీయబడినాడు.

1956 విప్లవంనాటి దాకా తన నిమ్యూనిస్టు యజమానులక్రింద కీలుపశువుగా నేవచ్చాడు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం కాదార్ రకోసికి ఇష్టుడైనాడు. దాంతో హంగేరియన్ కమ్యూనిస్టుపార్టీలో మంచి పలుకుబడి సంపాదించాడు.

1951 లో రకోసీ, కాదార్‌ల మధ్య శత్రుత్వం ఏర్పడింది. విద్రోహ చర్యలు చేస్తున్నాడనే అభియోగంక్రింద రకోసీ కాదార్ ని అరెస్టు చేయించాడు. కాదార్ మూడేళ్లు కారాగారంలో నరకయాతన అనుభవించాడు.

1954 లో కాదార్ జైలునుంచి విడుదలై మళ్ళీ పార్టీ అభిమానం సంపాదించాడు. కాదార్ విడుదలకు కారకుడు ఇమ్రినాజ్.

## లేఖలు

### మద్రాసు పి. టి. శాఖలో తెలుగువారికి ఉద్యోగాలు

ఆర్యా, మద్రాసు సర్కిలు తంతి తపాలాశాఖవారి ఆరవతేదీ "హిందూ" పత్రికలోని ప్రకటన ప్రకారము, తమిళము తెలిసినవారే ఉద్యోగార్హులని తెలియుచున్నది. కాని, మా మద్రాసు తెలుగు కేంద్ర మహాసభకు, జాన్ సెలలో తంతి తపాలాశాఖ డైరెక్టరు జనరల్, న్యూఢిల్లీ, నుండి భాషా అల్పసంఖ్యాకులను కూడ ఉద్యోగములలో చేర్చుకొనుటకు తగువిధమైన సవరణలు తీసుకొనిరాబడినవని తెలియపరచిరి. పై సవరణ మద్రాసు ప్రభుత్వాంగీకారముపై చేయబడినది. అయినప్పటికి మద్రాసు తెలుగు భాషా అల్పసంఖ్యాకులను పై ఉద్యోగములకు అనర్హులుగా చేయుటవంటి ఈ ప్రకటన తెలుగువారిని నిరాదరించుటయే కాగలదు. మద్రాసు పోస్టుమాస్టరు జనరల్ తమపై అధికారి (డైరెక్టరు జనరల్) ఉత్తరువును దయతో పరిశీలించి నూతన ప్రకటనను సరియైన విధముగ మార్పులతో త్వరలో ప్రకటించుదురని ఆశించుచున్నాను.

యి. సి. భాను,
(కార్యదర్శి మద్రాసు తెలుగు కేంద్ర మహాసభ)

* * *

### సంగం జాగర్లమూడి రైలు స్టేషనులో టిక్కెటుకొరత

ఆర్యా, మా గ్రామమునకు చుట్టుప్రక్కల 5-6 చిన్నపెద్ద గ్రామములు కలవు. మాకందరకు సంగం జాగర్లమూడి స్టేషను చిమాపమున గలదు. ఇచ్చటకు ప్రతినిత్యము కొన్ని వందలమంది రైలు ప్రయాణికులు వచ్చుచుందురు. కాని సుమారుగా 2 మాసములనుండి గుంటూరు తెనాలి వైపు ప్రయాణికులకు టికెటు లేవు. స్టేషను మాస్టర్లు క్రిమికోర్టి ప్రయాణికులకు వ్రాసి యిచ్చుచున్నారు. ఇలా కొంతమందికి కలిపి వ్రాసి యిచ్చుచున్నందున, బండి ఎక్కుటకు పుడు చాల బాధపడుతున్నారు.

ఈమధ్య ఆడిటర్ వచ్చినప్పుడు ఈ స్థితి వారి దృష్టికి తీసుకొని రాబడినది. కాని ప్రయోజనం శూన్యం వందలకొలది ప్రయాణికులతో కిట కిటలాడు మాస్టేషనునందు యీ టికెట్ల కొరత సహింపరానిదిగా వుంది. కనుక రైల్వే అధికారులు జాప్యము చేయక టికెట్లను సరఫరాచేసి మా ప్రయాణికుల యిబ్బందులను తీర్చవలసినదిగా కోరుచున్నాను.

—యన్. సత్యనారాయణాచార్య
(శేకూరు)

* * *

### నెల్లూరు జిల్లాలో సెకండరీ గ్రేడు కొత్త టీచర్లు

ఆర్యా, నెల్లూరు జిల్లాలోని సెకండరీ గ్రేడు అభ్యర్థులకు ఇనిటర్వ్యూలు జరిగి ఇప్పటికి సుమారు 8 మాసములైనను, వారికి ఉద్యోగ ప్రాప్తి లేకుండుట కడుంగడు శోచనీయము. ఇతర అభ్యర్థులకు అనగా డ్రాయింగ్, పెయింగ్, డ్రిల్లు టీచర్లకు పోస్టింగులు, పైగా సెకండరీ గ్రేడు టీచర్ల ట్రాన్సఫర్లు పరిపక్వవారు చేసియున్నారు. కాని క్రొత్త సెకండరీ గ్రేడు టీచర్ల నియామకాలు నిలిపివుంచుట కారణరహితమై యున్నది. నిర్బంధసంఘంలో వివాదాలను పేద ఉపాధ్యాయులనియామక విషయములపై తీర్పుకొనుట సమంజసముగాదు. కావున త్వరగా సెకండరీ గ్రేడు టీచర్ల నియామకాలు చేయాలని కోరుతున్నారు.

కుల్లాయపాలెము: వై. ఆర్. కె. శర్మ.

* * *

### ఆర్టుశిల్కు సూలు కొరత

ఆర్యా, ఆర్టుశిల్కు సూలు బజారులో దొరకక చాలా మగ్గములు నిలిచిపోయినవి. అధికమాసములో గుర్తిక్కుచున్నట్లు చేనేత పారిశ్రామికులపను అనవాళ్లు అలవికానివిఆర్టుశిల్కు సూలు కాక, పత్తిసూలు రకములు తయారుచేయవలెనన్న అచ్చులు, పన్నెలు సూర్చవలసివచ్చును. వాటికి మరలా డబ్బు ఖర్చుపెటవలసి వుండును. ఖర్చుపెట్టి తయారుచేసినా పదరు రకములు బజారుకు పడక, పరుకు నిలువ నిల్చివస్త్రములు, కష్టములు కలుగుచున్నవి.

ఆర్టుశిల్కు సూలును కంట్రోలుచేసి కోటాపద్ధతిని యేర్పాటు చేసినారట. కోటా లభించుపద్ధతి పరి అయిన సమాచారము యెవరికుండీ లభ్యముకాక, చాలా వ్యయప్రయాసలకులోనై కోటాగా కుండావున్నది కొందరికి. కావ ప్రభుత్వమువారు పదరు ఆర్టుశిల్కుసూలు కోటా చేనేత వారికి అందరికి సులభపదతిని అందేలాగున తమ చర్యతీసుకోగలరని, లేదా కంట్రోలు కోటాపద్ధతి పూర్తిగా తొలగించి మార్కెట్టులో ఎప్పటిరీతి స్వేచ్ఛగా లభించునట్లు చేయవలెనని విన్నవించుకొనుచున్నాను.

అలూరు: బూదార్పు కొండప్ప,
(చేనేత పారిశ్రామికుడు)

## 80 రకాల అరటిపళ్లు

### హరిపూర్‌లో పరిశోధన

పాట్నా, సెప్టెంబర్ 18: ముజఫర్‌పూర్ జిల్లాలోని హరిపూర్‌వద్ద అరటి పళ్ళ పరిశోధనా కేంద్రంలో 1200 ఎకరాల పోలంలో 80 రకాల అరటిపళ్ళపై ప్రయోగాలు జరుగుతున్నట్టు తిరహూట్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సం

# ఆగ్నేయాసియాలో ప్రజారోగ్యాభివృద్ధికి సమితి కృషి

## కేంద్ర ఆరోగ్యమంత్రి కర్మార్కర్ ప్రశంస

ఉదకమండలం, సెప్టెంబరు 20:

ఆగ్నేయ ఆసియాలో ప్రజారోగ్యాభివృద్ధికి, ఐక్యరాజ్యసమితి ఉపాంగమైన ప్రపంచ ఆరోగ్యసంస్థ చేస్తున్న కృషిని కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ ప్రశంసించారు.

ఆగ్నేయ ఆసియా ప్రాంతీయ సంఘసమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పుష్టికరమైన ఆహారం విషయంలో భారత దేశం ఆసక్తి చూపుతోందన్నారు.

సభ్యులకు స్వాగతము చెపుతూ కేంద్ర ఆరోగ్యమంత్రి ఇలా చెప్పారు: "ప్రపంచ ఆరోగ్యసంస్థ అన్వేషణా వ్యాధి నిర్మూలించి, ఆరోగ్యమును పెంపొందించే మార్గాలను అన్వేషించే నిమిత్తము ఇరుపొరుగు దేశాల ప్రతినిధులు ఇక్కడ సమావేశము అవటము చాలా ముదావహం ప్రపంచశాంతికొరకు, ప్రజలపాలిక సంక్షేమము కొరకు అంతర్జాతీయ సహకారము విషయంలో భారతదేశ దృక్పథము అందరికీ తెలిసిందే.

ప్రస్తుతము సభ్యదేశాలు అనేకము వ్యాధి నిర్మూలనకు ప్రపంచ ఆరోగ్య సంస్థ సహాయం పొందుతూవున్నాయి. ప్రపంచసంస్థ కేంద్రప్రభుత్వములసహకృషి ఫలితముగా వైద్యవిద్య విస్తృతమై అభివృద్ధి చెందింది. వైద్యశాలల పాఠ్యక్రమంలో వ్యాధి నిరోధనము, శాంఘిక వైద్యమునకు ప్రాధాన్యము ఎక్కువ అయింది. ఆరోగ్య కార్యక్రమాలకు గాను ప్రభుత్వాలు చాలా ఖర్చు చేస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ, శిక్షణ సంక్షేమ నిధితో సన్నిహితసంబంధము వుండుటవలన ఆరోగ్య కార్యక్రమాల అమలుకు కావలసిన పరికరాలు, సరఫరాలు సులభముగా లభ్యమవుతున్నాయి.

పుష్టికరమైన ఆహారము గూర్చిన ఫలితముగూర్చి భారతదేశము చాలా ఆసక్తితోవుంది. ఇతర దేశాలుకూడా అట్లాగే వున్నాయని తలుస్తాను. సాంకేతిక చర్చా ఫలితము ఈ సమస్యకు పరిష్కార మార్గము లభించగలదని ఆశిస్తున్నాను," అన్నారు.

కేంద్ర ఆరోగ్యమంత్రి హాజరుకానందున వారి స్థానంలో ఉపాధ్యక్షుడు ఆరోగ్యశాఖల డైరెక్టరు జనరల్ శ్రీ వి. శ్రీనివాసన్ చదివారు.

అంతకుముందు ప్రాంతీయ సంఘం సమావేశానికి శ్రీ శ్రీనివాసన్ అధ్యక్షుడుగను, ఆఫ్ఘనిస్తాన్ వైద్యశాఖల డైరెక్టరు డా॥ ఎ. ఆర్. హకీమా ఉపాధ్యక్షుడుగను ఎన్నికయినారు.

ప్రారంభములో నిన్న ఏర్పాటు అయిన అస్థాన నిర్ణయసంఘం నివేదికను ప్రాంతీయ సంఘంవారు ఆమోదించారు.

ప్రపంచ ఆరోగ్యసంస్థ అసిస్టెంటు డైరెక్టరు డా॥ ఎఫ్. గ్రండీ డైరెక్టరు జనరల్ ప్రాంతీయసంఘానికి పంపిన సందేశాన్ని చదివారు.

### హామర్‌షెల్డ్‌కు శ్రద్ధాంజలి

నిన్న ఉదయం ఇక్కడ ఆర్నెమోర్ హౌస్‌లో ప్రారంభమైన ఆగ్నేయ ఆసియాకు సంబంధించిన ప్రపంచ ఆరోగ్యసంస్థ తాలూకు ప్రాంతీయ సంఘం 14వ సమావేశము సమితి కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డు మృతికి సంతాప సూచకముగా వాయిదా పడింది. సమావేశాన్ని గవర్నరు శ్రీ బిష్ణురాం మేధీ ప్రారంభించారు.

సమావేశానికి అధ్యక్షతి వహించిన డాక్టర్ సి. మణి విదేశప్రతినిధులలో సమావేశమువుతున్నామనీ, సమితికార్యదర్శి మృతికి సంతాప సూచకముగా సమావేశమును వాయిదా వేయడము సమంజసముగా వుండగలదని అన్నారు.

సమావేశమును ప్రారంభిస్తూ గవర్నరు కూడా శ్రీ హామర్‌షెల్డు మృతి కి విచారము ప్రకటించి ప్రపంచశాంతికి ఆయన చేసిన కృషిని ప్రశంసించారు. కేంద్ర ఆరోగ్యమంత్రి తరపున కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ బి. ఆర్. టాండన్ గవర్నరుతో పాటు తమ సంతాపమును తెలియజేశారు. ఐక్యరాజ్య శిశు సంక్షేమనిధి ప్రాంతీయ ప్రతినిధి పి. ఎఫ్. జార్జన్ హామర్‌షెల్డు మృతి ప్రపంచానికి తీరని లోటని అన్నారు.

ఆ తరువాత అఫ్ఘనిస్తాన్ ఇండోనీషియా, థాయిలాండ్ ప్రతినిధులతో సభ్యదేశాల ప్రతినిధుల అర్హతా నిర్ణయ సంఘాన్ని ఏర్పాటుచేశారు.

సమావేశము వాయిదా పడేముందు సభ్యులు ఒకనిమిషము పాటు మౌనము పాటించారు.

### స్వీడన్‌లో సంతాపం

స్టాక్‌హోమ్, సెప్టెం 19: తన ప్రముఖ పౌరులలో ఒకరైన శ్రీ హామర్‌షెల్డ్ మరణించినందుకు స్వీడన్ దేశమంతా నేడు విచారంలో మునిగిపోయింది.

రాజభవనము, మంత్రిమండల, పార్లమెంటు భవనాలు తదితర ప్రభుత్వ కేంద్రాలమీద పతాకాలను సగానికి దించివేశారు.

---

బొంబాయి, సెప్టెంబరు 18: ఉత్తర బొంబాయినుంచి పార్లమెంటుకు తాము పోటీచేయబోవటం లేదన్న వార్తలను శ్రీ కృష్ణమీనన్ ఖండించారు. "కాంగ్రెసు పార్టీ వన్ను అభ్యర్థిగా నిర్ణయించింది. ఆ నిర్ణయంమీద ప్రశ్నే లేదు" అన్నారు.

# కాండ్యరాజురత్న కిరీటం మాయం

## సింహళంలో చోరీ

కొలంబో, సెప్టెంబరు 20: 17వ శతాబ్దంలో సింహళ మధ్య ప్రాంతంలోకి పోర్చుగీసువారు ఆక్రమణ జరుపగా వారిని విజయవంతంగా ఎదుర్కొని వెనక్కు పంపిన కాండ్యన్ చక్రవర్తి, 11వ రాజసింగ కిరీటం కాండీ మ్యూజియంలోని పేటికనుండి మాయమయిందని నేడు సింహళ పోలీసులు వెల్లడిచేశారు.

వజ్ర వైడూర్యాలతో పొదగబడిన ఆ మకుటం రు 15,000 ల విలువ చేస్తుందట. రాత్రి లోపలకు ప్రవేశించిన దొంగలే బహుశా దీన్ని దొంగిలించి వుంటారని పోలీసులు భావిస్తున్నారు. పోలీసు దర్యాప్తు జరుగుతున్నది.

ఈ మకుటాన్ని సింహళంలోని ఒక బుద్ధ దేవాలయం 1904 లో కాండీ వస్తు ప్రదర్శనశాలకు బహూకరించింది.

# హామర్‌షెల్డ్ మృతి:

## కాంగ్రెస్ కార్యవర్గ సంతాపం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:—

కాంగోపై భద్రతామండలి ఆమోదించిన తీర్మానాలను అమలు జరుపుతున్న విశ్వశ్రేయస్కార్యాన్ని నిర్వహిస్తూ ఉండగా శ్రీ హామర్‌షెల్డ్ దుర్మరణానికి లోనైనందుకు సానుభూతి తెలుపుతూ కాంగ్రెస్ కార్యవర్గం నేడొక తీర్మానాన్ని ఆమోదించింది.

శ్రీ నెహ్రూ ప్రతిపాదించిన తీర్మానానికి అందరూ వెంటనే అంగీకరించినట్లు అధిష్ఠానవర్గ ప్రతినిధి చెప్పారు.

శ్రీ హామర్‌షెల్డ్ మరణానికి కారణమైన యీ విమాన పతనాన్ని గురించి క్షుణ్ణంగాను అధికార పూర్వకంగాను దర్యాప్తు జరిపించవలసినదిగా కోరుతూ నేపాల్ రాజు మహేంద్రభట్టాయీదూ నుంచి ఒక ప్రకటన చేశారు.

# గురుద్వారాలలో అకాలీల అకృత్యాలు

## అనేక ఆయుధాలున్నాయని శ్రీ కైరాన్ ఆరోపణ

చండీగఢ్, సెప్టెంబరు 19: పరిస్థితిని ఎగుదొక్కడానికి తాము చేయగలిగింది ఏమిటో అకాలీలు పరీక్షించి చూచుకున్నారని, అందులో ప్రకటింపబడిన అనేకమంది వేర్పాటువాదులు పాల్గొన్నారని ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ నేడిక్కడ పత్రికా విలేఖరులకు తెలియజేశారు. పోలీసులు స్వర్ణదేవాలయంపై దాడి చేసి, ఎగుదొక్కేందుకు చేయబడిన కమిటీలో అకాలీలు విన్న ఒకపాట 'రికార్డులు' వేసుకున్నారని చెప్పారు.

వారిదగ్గర ఒక బియ్యి బరిసెలు, మందుగుండు సామాను, పరికరాలు కలిగివున్నట్లు ప్రత్యేకింపబడిన ఇక రైఫిల్, ఒక మరతుపాకి ఉన్నాయని శ్రీ కైరాన్ చెప్పారు. యాత్రికులు ఆధ్యాత్మిక చింతనకు, భగవంతుని అర్చనకు దర్శించే ఈ దేవాలయాలను నేడు అకాలీలు అభ్యంతరకరమయిన చట్టవిరుద్ధ కార్యకలాపాలకు నిలయాలుగా చేస్తున్నారన్న పరమ సత్యాన్ని ప్రజలుగుర్తించాలని శ్రీ కైరాన్ కోరారు.

### మాస్టర్ తారాసింగ్ ఆరోగ్య పరిస్థితి

అమృత్‌సర్, సెప్టెంబరు 19 మాస్టర్ తారాసింగ్ ప్రాయోపవేశాన్ని ప్రారంభించి నేటికి 36 రోజులయింది. ఇంతవరకు 31 పౌండ్లు బరువు కోల్పోయారు.

ఆయన స్థితి మరింత దిగజారి పోయిందని, నీరసం యింకా ఎక్కువయిందని నేడు వెలువడిన వైద్యప్రకటనద్వారా తెలుస్తోంది.

### సూర్యదేవ్ ఆరోగ్యస్థితి

అమృత్‌సర్, సెప్టెంబరు 19: నేటికి 35 రోజులుగా ప్రతిదీక్షను కొనసాగిస్తున్న యోగిరాజ్ సూర్యదేవ్ చాలా నీరసంగా కనపడుతున్నారని, ఆయన పరిస్థితి మరింత దిగజారిందని నేడు వెలువడిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ఆయన ఆరోగ్యస్థితి చాలా ఆందోళన కలిగిస్తోందని తెలుస్తోంది.

మాస్టర్ తారాసింగ్ కొనసాగించే వరకు తాను నిరాహారదీక్షను కొనసాగించదలచుకున్నానని యోగిరాజ్ సూర్యదేవ్ పత్రికా విలేఖరులకు చెప్పారు.

# పాఠశాలపై పిడుగుపడి 4 విద్యార్థుల మృతి

దేవ్‌ఘర్, (బీహార్), సెప్టెంబర్ 19. ఇచటికి 40 మైళ్ళ దూరంలో వున్న సంతాల్ పరగణాలజిల్లాకు చెందిన పోరియహాట్ లో ఒక వున్నత పాఠశాలభవనంపైపిడుగు పడినందున నలుగురు విద్యార్థులు మరణించారని, 16 మంది గాయపడ్డారని ఇచటికిచేరిన సమాచారం వెల్లడిచేస్తున్నది.

# కాంగో ప్రతినిధిపై అమెరికా ఆంక్ష

## విమానాశ్రయంలోనే నిర్బంధం

న్యూయార్క్, సెప్టెంబరు 20: కాంగో తొలిప్రధాని శ్రీ పాట్రిస్ లుమంబాకు అత్యంత సన్నిహితుడైన థామస్ కంజాను తమదేశంలో ప్రవేశించరాదంటూ అమెరికా ప్రభుత్వం ఆంక్ష విధించింది. ఆయన నిన్నరాత్రి విమానాశ్రయంలో దిగగా, ఎటువెళ్లకుండా అక్కడే అటకాయించి ఉంచారు. ఈ సంగతి వలసశాఖ ప్రతినిధి ఇవాళ వెల్లడించారు.

కాంగో రిపబ్లిక్ తరపున ఐక్యరాజ్య సమితి సమావేశంలో పాల్గొనడానికి ప్రతినిధిగా వచ్చానని శ్రీ కంజా అంటున్నారు.

ఆయన హోదా ఏమిటో స్పష్టంగా తేలలేదనే సెపంపై వలసశాఖాధికారులు నిర్బంధంలోఉంచి, విదేశాంగ శాఖవారి సలహా అడిగారు. అక్కడి నుంచి వర్తమానం రాగానే, కంజా ప్రవేశానుమతిపత్రాన్ని వారు రద్దు చేశారు.

కంజా కాంగోకు తిరిగి వెడతారనే వలసశాఖాధికారులు చెప్పారు కాని, ఎప్పుడు వెళ్లేది, ఎలా వెళ్లేది వివరించలేదు.

### హామర్‌షెల్డ్ శవం తెచ్చేందుకు ఏర్పాట్లు

జినీవా, సెప్టెంబర్ 19: ఐక్యరాజ్య సమితి తాలూకు యిక్కడి యూరోపియన్ కార్యాలయం డైరెక్టర్ జనరల్ శ్రీ పయెరీ స్పైనెల్లీ, శ్రీ హామర్‌షెల్డ్ శవాన్ని తీసుకొని రావటంకోసం నేడు శాలిస్బరీకి (రొడీషియా) బయలుదేరారు.

శ్రీ హామర్‌షెల్డ్ శవాన్ని యింకా ఆయనతోపాటు మరణించిన యితర అధికారుల శవాలను ప్రత్యేక విమానంలో స్టాక్‌హోమ్‌కు పంపుతారు. అక్కడి నుంచి వాటిని ఖననంచేసే ఆయా స్థలాలకు తరలిస్తారు.

శ్రీ స్పైనెల్లీతోపాటు శ్రీ హామర్‌షెల్డ్ మేనల్లుడు పట్ హామర్‌షెల్డ్ ఆయన భార్యగూడా శాలిస్బరీకిబయలుదేరి వెళ్లారు.

# వచ్చేఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు

## చందాబకాయిల వసూలుకు చిత్తూరుజిల్లా కాంగ్రెసు సూచన

(స్వకీయ విలేఖరి)

చిత్తూరు, సెప్టెంబరు 19: వచ్చే ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయంలో, ఇప్పటి పార్లమెంటు, శాసనసభ, రాజ్యసభసభ్యులు జిల్లాకాంగ్రెసు సంఘానికి చెల్లించవలసిన చందాలు చెల్లించి, చందాల బకాయిలేదని సర్టిఫికేట్లు పొందినవారికి మాత్రమే, తిరిగి అభ్యర్థిత్వ మివ్వాలని ప్రదేశ్ కాంగ్రెసును, అఖిలభారత కాంగ్రెసును కోరుతూ చిత్తూరుజిల్లా కాంగ్రెసు సర్వసభ్య సమావేశం వారు తీర్మానించారు.

# భారతీయ సంస్కృతిలో రష్యా ఆసక్తి

హైదరాబాదు, సెప్టెంబరు 20: పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు 24 వ తేదీన ప్రదర్శన మైదానంలో 'భారతీయ సంస్కృతి పట్ల రష్యా ప్రజల ఆసక్తి' ప్రదర్శనను ప్రారంభిస్తారు. ఇండో-సోవియట్ సాంస్కృతిక సంఘంవారు ఈ ప్రదర్శనమును ఏర్పాటు చేస్తున్నారు.

# కృష్ణాగోదావరి నదీజలాల పంపిణీపై వివిధరాష్ట్రాలచర్చలు

## అక్టోబర్ 3 న గుల్హాతీ సంఘం అధ్వర్యాన న్యూఢిల్లీలో సమావేశం ఏర్పాటు

బెంగుళూరు, సెప్టెంబరు 20: వివిధరాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి నదీజలాల పంపిణీకి సంబంధించిన సమస్యలను పరిశీలించే నిమిత్తము గుల్హాతీ సంఘం వారు అక్టోబరు 3నుండి 8వరకు న్యూఢిల్లీలో ఒక అంతరరాష్ట్రీయ సమావేశమును ఏర్పాటు చేశారు.

పబ్లిక్ వర్క్సుడిపార్టుమెంటు సలహాదారుడు శ్రీ యం. ఎస్. తిరుమల అయ్యంగార్, పబ్లిక్ వర్క్సుశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. జె. క్లెర్మాండెజ్, మరికొందరు వుద్యోగులు మైసూరు ప్రభుత్వము తరపున సమావేశములో పాల్గొంటారు.

నివేదిక వ్రాయుటకు పూర్వము రాష్ట్రప్రభుత్వాలనుండి మరికొంత భోగట్టా సేకరించే నిమిత్తము గుల్హాతీ సంఘం ఈ సమావేశాన్ని ఏర్పాటుచేసినట్లు తెలుస్తున్నది.

# హామర్‌షెల్డ్ మృతి ప్రపంచానికి దెబ్బ

## స్వీడిష్ ప్రధానికి నెహ్రూ సానుభూతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19: శ్రీ హామర్‌షెల్డ్ మరణం ప్రత్యేకించి యీ తరుణంలో పెద్దదెబ్బ అని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ, స్వీడన్ ప్రధాని శ్రీ టాగే ఎర్లాండర్‌కు పంపిన సందేశంలో పేర్కొన్నారు.

కాంగో విషయంలో సమితి నిర్ణయాలను ధైర్యంగా అమలు జరుపుతున్న సమయంలో ఆయన అట్లా మరణించటం మరింత విచారకరమని ఆయన అన్నారు.

"సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్ దుర్మరణాన్ని గురించి విని నేనెంతో దురపిల్లిపోయాను. మీ దేశంలో చాలా ప్రముఖుడైన ఆయన గొప్ప అంతర్జాతీయ ఉద్యోగిగా శాంతి, అంతర్జాతీయ సహకారాలకోసం చాలా సంవత్సరాలు కృషి చేశారు. ఈ తరుణంలో ఆయన మరణించటం పెద్దదెబ్బ.

మీకు నా సానుభూతిని తెలుపుతున్నాను" అని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

లండన్‌లోని మాజీ భారత హైకమీషనర్ సమితి సర్వప్రతినిధిసభ మాజీ అధ్యక్షురాలుఅయిన శ్రీమతి విజయలక్ష్మీపండిట్ కైరోనుంచి ఒకప్రకటన చేస్తూ శ్రీ హామర్‌షెల్డ్ మృతి గొప్ప నిర్భాంతి కలిగించిందన్నారు.

భారతి ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ వియన్నాలో జరుగుతున్న ప్రపంచబ్యాంకు సమావేశంలో మాట్లాడుతూ శ్రీ హామర్‌షెల్డ్‌కు జోహార్లు అర్పించారు.

### ప్రపంచశాంతికి అపరోధం: సిరిమావో ప్రకటన

కొలంబో, సెప్టెంబరు 19. శ్రీ హామర్‌షెల్డ్ అకాల దుర్మరణం సమితి కొనసాగిస్తున్న కృషికి, ప్రపంచ శాంతికి తీవ్ర అవరోధమని సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండార నాయకే తెలిపారు.

### ప్రపంచశాంతికి గొడ్డలిపెట్టు—గెయిట్‌స్కెల్

శ్రీ హామర్‌షెల్డ్ మృతి ప్రపంచ శాంతికి గొడ్డలి పెట్టులాంటిదని బ్రిటిష్ ప్రతిపక్ష లేబర్‌పార్టీ నాయకుడు శ్రీ హగ్ గెయిట్‌స్కెల్ చెప్పారు.

# మద్రాస్ - ఢిల్లీ మధ్య రైళ్లు

## నేటినుండి మామూలు మార్గాన నడక

మద్రాసు, సెప్టెంబరు 20: మద్రాసు నుండి ఢిల్లీకి వెళ్లే రైళ్లు సెం 15 గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌తో ప్రారంభించి మామూలు మార్గాన నడుస్తున్నాయి.

నిన్న ఇక్కడినుండి బయలుదేరిన జి. టి. ఎక్స్‌ప్రెస్‌కూడా మామూలు మార్గానే నడుస్తున్నది.

# విదేశవ్యవహారాల కార్యదర్శితో గాల్‌బ్రేత్ చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9: భారతదేశంలోని అమెరికా రాయబారి, శ్రీ జాన్ కెన్నెత్ గాల్‌బ్రెయిత్ నిన్న విదేశవ్యవహారాల కార్యదర్శి, శ్రీ ఎం. జె. దేశాయ్‌ని కలుసుకుని వారితో బెర్లిన్ సమస్య, తదితర సమస్యలపై అమెరికా ధోరణిని వివరించారు. శ్రీ గాల్‌బ్రెయిత్ ఇటీవల అమెరికాకు వెళ్లి, అధ్యక్షుడు శ్రీ కెనడీతో ముఖ్యప్రపంచ సమస్యలనుగూర్చి సంప్రతింపులు చేసి వచ్చారు.

# పంటలో నేర్పు వివాహ సుఖానికి కీటుకు

న్యూయార్క్, సెప్టెంబరు 20: అజాగ్రత్తతో, శ్రద్ధలేకుండా పంట చేసే పెళ్ళిళ్ళ సంబంధాలు తెగిపోగలవని అమెరికాలోని గృహిణులకు ఒక హెచ్చరిక వచ్చింది. ఒక స్త్రీ తన వంటవిషయాన్ని జాగ్రత్తగా చూచుకోకపోతే అమెరికాలో ఒకవిధమైన వైరుధ్యాన్ని ప్రవేశపెడుతుందని ఆహార ప్రణాళిక అధికారి మైనర్ అన్నారు: వివాహ సుఖాన్ని ఆనందించాలంటే గృహిణులు చక్కగా వంట చెయ్యాలి అని అన్నదామె

# ప్రపంచ సమస్యల పరిష్కారావశ్యకత

## హామర్‌షెల్డ్ మృతిపట్ల జపాన్ పరిస్థితి: మీనన్ హెచ్చరిక

న్యూయార్క్, సెప్టెంబరు 20: ప్రపంచ సమస్యలను తక్షణం పరిష్కరించవలసి ఉన్నదనీ ఈ అవసరం యిదివరలో ఎన్నడూ లేనంత అధికంగా యిప్పుడు కనిపిస్తున్నదనీ భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ హెచ్చరించారు.

కాలం చాలా గడ్డుగాఉన్నదంటూ యీ దురంతం (హామర్‌షెల్డ్ మృతి) అసలే క్లిష్టంగా ఉన్న పరిస్థితిని మరింత జటిలం చేసిందని ఆయన అన్నారు.

భారతి ప్రతినిధివారి నికి నాయకత్వం వహించేనిమిత్తం శ్రీమీనన్‌లండన్‌నుంచి నిన్న సాయంత్రం యిక్కడికి చేరుకున్నారు. ఆయన బలహీనంగా కనిపించారు. కష్టమ్సుగదినుంచి నడిచి రావటానికి ఆయన తన చేతికర్రను ఊతం చేసుకొనవలసి వచ్చింది.

న్యూయార్క్‌లోని ఆయన స్వంత వైద్యుడు డా. విలియమ్ యమ్. హిట్‌జిగ్ విలేఖరులతో మాట్లాడుతూ, శ్రీ మీనన్ కులాసాగా లేరని తెలియజేశారు. ఆయనతో పాటు ముగ్గురు భారతీయ ప్రతినిధులు శ్రీయుతులు శ్రీ బి. యన్. చక్రవర్తి, సి. యస్. ఝా, జె. యన్. ఖోస్లా గూడా విమానాశ్రయంవద్ద హాజరైనారు.

నూతన కార్యదర్శి కొనటానికి ఎవరికి అవకాశంఉంది? అని ప్రశ్నించగా 'వెళ్లి పరిశీలించవలసి ఉంది' అన్నారు.

సమితి పునర్వ్యవస్థీకరణకు సోవియట్ యూనియన్ ప్రతిపాదించిన 'ట్రాయికా' సూత్రాన్ని గురించి చర్చించేందుకు ఆయన నిరాకరించారు.

బెర్లిన్ అంశాన్ని గురించిన ఒక ప్రశ్నకు జవాబిస్తూ, "మనము ఆలోచించి వున్నట్లయితే అది అక్కడ ఉండవలసింది. దానిని సభ చర్చనీయాంశాల్లో (అజెండా) చేర్చవలసింది" అన్నారు.

నిరాయుధీకరణను గురించిన ఒక ప్రశ్నకు సమాధానంగా "నాకు బహిరంగా ఉంది. వెళాలి" అని శ్రీ కృష్ణ మీనన్ తెలియజేశారు.

# బిజెర్టా సమస్యకు సమంజస పరిష్కారం

## ఫ్రాన్సు టునీసియాల మధ్య ఫలప్రదమైన చర్చలు

పారిస్, సెప్టెంబరు 20: జులైనెలలో భీకర పోరాటానికి తావలమైన బిజెర్టాను మళ్లీ మామూలు పరిస్థితికి తెచ్చేవిషయంలో ఫ్రాన్సుకూ, టునీసియాకూ త్వరలోనే ఒప్పందం కుదిరే అవకాశం కనిపిస్తోందని ఫ్రెంచి విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒకరు రాత్రి అన్నారు.

ఈ విషయమై ఉభయపక్షాలకూ జరుగుతున్న సమాలోచనలు అనుకూల వాతావరణంలో ఫలోన్ముఖంగా సాగుతున్నాయనీ, అక్కడి ఫ్రెంచిసైనిక సావరం చుట్టుపట్ల ప్రస్తుతంవున్న ఫ్రెంచిసేనల ఉపసంహారం అప్పుడే కొంత సాధ్యమైనదనీ ఆప్రతినిధి పత్రికా గోష్ఠిలో తెల్పారు.

బిజెర్టా పట్టణం వీధులలో అడ్డంగా నిల్చిన ముళ్ళతీగ అవరోధాలను ఫ్రెంచి సేనలు తొలగిస్తున్నట్లు ట్యూనిస్ రేడియో నిన్నటే ప్రకటించింది. ఫ్రెంచిసేనలను వాటి స్వస్థావరాలకు పంపేవిషయమై ఒప్పందం కుదిరినట్లు టునీసియాలో పాలనాధికారం వహించివున్న నియోడస్తూరీ పార్టీ వారిపత్రిక 'అల్ అమల్' ప్రకటించింది. కాని అవిషయం పారిస్‌లో ధృవపడలేదు.

# ఆంధ్రనుంచి బియ్యం ఎగుమతికి రోజూ 60 వాగెన్లు మాత్రమే సప్లై

## 3 వ ప్రణాళిక పథకాలు పూర్తికానిదే కొరత తీరదని రైల్వే అధికారి జవాబు

### విజయవాడలో త్రిపక్షసమావేశం: బినామీ ఇండెంట్లు తగవని మిల్లరకు రాష్ట్రమంత్రి హితవు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ, సెప్టెంబరు 20:

"మనరాష్ట్రంనుండి బియ్యము శీఘ్రముగా ఎగుమతికి అధికంగా వాగనులను కేటాయించే విషయములో కేంద్ర ప్రభుత్వమునకు నచ్చచెప్పేందుకు రాష్ట్రప్రభుత్వము శక్తి వంచనలేకుండా ప్రయత్నిస్తున్నారని రాష్ట్రవ్యవసాయమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఆంధ్రప్రదేశ్ రైసుమిల్లర్లకు నేడు హామీ ఇచ్చారు.

తృతీయప్రణాళికలోని పథకాలు పూర్తిఅయ్యేవరకు విజయవాడ డివిజన్‌లో తాము సగటున రోజుకు 60 వాగనులకు మించి బియ్యము రవాణాకు కేటాయించలేమని దక్షిణరైల్వే చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు శ్రీ మాధవమీనన్ స్పష్టము చేశారు.

వాగనుల కొరతవిషయములో చర్చించేందుకు రైల్వే అధికారుల మిల్లర్ల ప్రతినిధుల సమావేశాన్ని నేడు ఇక్కడ ఆహారశాఖ మంత్రి ఏర్పాటు చేశారు. రైల్వేతరపున శ్రీ మాధవ మీనన్, విజయవాడ డివిజన్ సూపరింటెండెంటు శ్రీ పరమేశ్వరన్ పాల్గొన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల డైరెక్టరు శ్రీ నరసింగరాజు, జిల్లా కలెక్టరు శ్రీ వేపా, వాణిజ్యపన్నుల ఉద్యోగి శ్రీ వరదరాజులు, మిల్లర్ల తరపున ఆంధ్రప్రదేశ్ సంఘాధ్యక్షుడు శ్రీ కె. నాగభూషణం, కార్యదర్శి శ్రీ ఎ. సుబ్బారావు, శ్రీ రోశయ్య, శ్రీ నారాయణమూర్తి ప్రభృతులు పాల్గొన్నారు. కేరళరాష్ట్రమునుండి రిలిన్యూబోర్డు సభ్యుడు శ్రీ గోవింద మీనన్‌కూడా వచ్చారు.

వ్యవసాయమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఇలా చెప్పారు: 'రాష్ట్రప్రభుత్వము వాగనుల విషయంలో చేయగలిగినదంతా చేస్తుంది. అయితే బినామీ ఇండెంట్లను మిల్లర్లు మాన్పించాలి. సరుకు లేనివాగుకూడా ఇండెంట్లు పెట్టి ఇతరులను ఇబ్బంది పెట్టడము సమంజసముకాదు. రైల్వేవారి కొత్త పద్ధతివల్లకూడా వాగనుల కొరత తీరడములేదు. బియ్యముగాక, పందదార మొదలైనవి కూడా ఎగుమతి చేయవలసివుంది. విజయవాడ కీలకస్థానము అయినందున ఇక్కడ ఇరకాటము పరిస్థితి ఏర్పడింది. అందరి సహకారముతో దానిని తొలగించుకోవాలి."

శ్రీ మాధవ మీనన్ మాట్లాడుతూ, ఈ ఏడు బ్రాడ్ గేజ్‌లో 10 వేలు, మీటరు గేజ్‌లో 8 వేలకుపైగా వాగనులు 3 లక్షల 80 వేల టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేశాము, అన్నారు. "తృతీయ ప్రణాళిక ప్రాజక్టులు పూర్తి అయితే తప్ప వాగనుల కొరత తీరదు. గుడివాడ—భీమవరంమధ్య వచ్చే సెలలోను, విజయవాడ-మచిలీపట్నము మార్గమువచ్చే సంవత్సరంలోను బ్రాడ్ గేజ్‌గా మార్చటము పూర్తి అవుతుంది. అప్పుడుకొంతి ఇబ్బంది తప్పుతుంది. ఒక్కొక్కరోజున మిల్లర్లు వేలకొద్దీ ఇండెంట్లను రద్దుచేస్తున్నారు. మిల్లర్లు తమ సంఘంద్వారా ఇండెంట్లను రిజిస్టరుచేసుకోవాలి. ఈ విషయంలో మిల్లర్లు, కమిషన్ ఏజంట్లు అంగీకారానికి రావాలి" అని శ్రీ మాధవ మీనన్ చెప్పారు.

విజయవాడ డివిజన్ సూపరింటెండెంటు అధిక పంటకు సంబంధించి పౌరసరఫరాల డైరెక్టరు ఇచ్చే అంకెలు, మిల్లర్లుఇచ్చే లెక్కకుపొంతన వుండటం లేదన్నారు.

ఈ సంవత్సరము మిసులు జిల్లాలు నాలుగింటిలోను 4½ లక్షల టన్నుల బియ్యము అధికముగా వుండగలదని పౌర సరఫరాల డైరెక్టరు తెలిపారు. ఇంతవరకు 2½ లక్షల టన్నులు రైల్వే ద్వారా రవాణా అయింది. మిగిలిన వ్యవధిలో లక్ష టన్నులకుపైగా ఎగుమతి చేయగలము.

శ్రీ సుబ్బారావు మిల్లర్ల తరపున మాట్లాడుతూ తమవద్దవున్న నిల్వలను వాణిజ్య పన్నులశాఖద్వారా సరిచూచుకోవచ్చని చెప్పారు. రైల్వే ద్వారాగాక లారీల ద్వారా లక్ష టన్నుల బియ్యం ఎగుమతి అయిందనీ ఇంకా లక్ష టన్నులు నిల్వలోవున్నాయనీ, ఇదిగాక రైతులదగ్గర లక్ష టన్నులు వున్నాయనీ, రైల్వేలు నిల్వలో సగానికిమించి వాగనులు సరఫరా చేయలేకుండా వున్నాయన్నారు.

1960 సెప్టెంబరులో ఇండెంటుచేసిన బియ్యానికి ఇంతవరకు వాగనులు కేటాయించని సందర్భాలు వున్నాయని శ్రీ నాగభూషణం చెప్పారు.

శ్రీ రోశయ్య మాట్లాడుతూ మిల్లులో బియ్యం ఏవిధముగా పాడు అవుతున్నాయో గమనించాలని మంత్రిగారిని కోరారు. సరుకు నిల్వలనుబట్టి మిల్లర్లు ఇండెంట్లను రిజిస్టరు చేస్తున్నదీ లేనిదీ దర్యాప్తు చేస్తే తెలుగలదని చెప్పారు.

కేరళకు బియ్యము ఎక్కువగా కావలసివున్నందున ఈ విషయంలో పరిస్థితిని తెలుసుకునే నిమిత్తము ఆ రాష్ట్రి రిలిన్యూబోర్డు సభ్యుడు వచ్చి వున్నారని శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేశారు.

పౌరసరఫరాల డైరెక్టరు వందన సమర్పణ చేశారు.

# పశ్చిమ జర్మనీ కొత్తప్రభుత్వం

## అడెనోవర్ ప్రధానిత్వానికి ఫ్రీ డెమోక్రాట్ల వ్యతిరేకత

బాన్, సెప్టెంబరు 20: క్రిస్టియన్ డెమొక్రాట్లతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయటానికి తమపార్టీ సిద్ధమేకాని, డాక్టర్ కొన్‌రాడ్ అడెనోవర్ ప్రధానిగా వుండేందుకు మాత్రం తాము సుతరామూ సమ్మతించేది లేదని పశ్చిమ జర్మనీ ఫ్రీ డెమొక్రాటిక్ పార్టీ నాయకుడు ఎరిక్ మెంజే నిన్న అసందిగ్ధంగా ప్రకటించారు.

పశ్చిమ జర్మనీ పార్లమెంటుకు మొన్నజరిగిన ఎన్నికలలో శ్రీ అడెనోవర్ పక్షమైన క్రిస్టియన్ డెమొక్రాటిక్ పార్టీ చాలా స్థానాలు గెల్చుకొన్నా తనంతట తాను ప్రభుత్వం ఏర్పర్చుకలిగిన సంఖ్యాధిక్యతను పొందలేక పోయింది. ఈ ఫ్రీ డెమొక్రాట్లను కలుపుక

రోజా పుష్ప లేహ్యము
అతిర్జం, గర్భవాతం, మలబద్ధకం, హరిచి తక్కగా విరోచనము తీర్దకష్టను కలిగించును. 15 రూ॥ డబ్బీ రు 1-4-0 పోస్టేజి రు 1-1-0 మా క్యాటలాగు. కావలందు ఉచితం.
వి. శి. ఏ. అండు కో, ఆయుర్వేద నమూజులు, పెరికపి, నెల్లూరు జిల్లా.

మనోల్లాసము కలిగించే
చల్లదన మిచ్చు
బెంగాల్ కెమికల్
గోల్డన్ ఆమ్లా
హేరాయిల్
దీని శ్రేష్టత, సువాసనసాటిలేనివి. ఒత్తు గాసెంట్రుకలను పెంచుటకిది ఉత్తమ మైనది.

నేటినుండే ప్రారంభించండి.
పెద్దషాపు లన్నింటిలో లభించును.
బెంగాల్ కెమికల్
కలకత్తా: బొంబాయి: కాన్పూరు.
ముద్రాసు రాష్ట్రమునకు డిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్: ఆర్. ఎల్. గాంధీ & కంపెనీ లిమి. బందరువీధి ముద్రాసు.
ఆంధ్రరాష్ట్రానికి డిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్ సత్యనారాయణ ఫార్మసీ. కుమ్మరివీధి, విజయవాడ. & విజయనగరం.

మద్రాసుజిల్లా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో మొన్న సాయంత్రం సెంట్రల్ జైలు కోటవద్ద పికెటింగు జరిగింది. పోలీసులు ఆ సందర్భంలో శ్రీ మణలి కందస్వామిని, ఇంకా ఇతరులను అరెస్టుచేశారు.

# రాష్ట్రవార్తలు

## గోపువానిపాళెం పాఠశాల భవనం ప్రారంభోత్సవం

హనుమాన్‌జంక్షన్, సెప్టెంబరు 18. వీరవల్లి పంచాయతీసమితి ప్రాంతంలోని గోపువానిపాళెం గ్రామంలో సమితి, స్థానిక పంచాయితీ, ఉయ్యూరు భూతిఖర్చా బ్యాంకు ఆధ్వర్యములు శ్రీ వెంకటేశ్వరరావు యిచ్చిన విరాళాల మొత్తం రు 12400 లతో కట్టించిన ప్రాథమిక పాఠశాల భవనానికి కాసవభ్యుడు శ్రీ కొడాలి వెంకటరత్నం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు రిజర్వు బ్యాంకు డైరెక్టరు, విజయవాడ కోఆపరేటివ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ ఈడ్పుగంటి బాలవీరరాఘవయ్య అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఎస్. అనంతయ్య, వెంకటేశ్వరరావు, ఈ. బాలవీరరాఘవయ్య, పుటుంటు శివరామకృష్ణగార్లు ప్రాథమిక విద్య పాఠశాల భవనాల ఆవశ్యకతనుగూర్చి ప్రసంగించారు. స్థానిక గ్రామసేవికి వందన సమర్పణతో సభ ముగిసింది.

వీరవల్లి పంచాయతీ సమితి సహకారంతోను, శ్రీ కొరివిడి సాగభూషణం, పంచాయతీ విరాళములతో మొత్తం (రు 12400) కొయ్యగూరిపాడు గ్రామంలో నిర్మించబడిన ప్రాథమిక పాఠశాల భవనానికికూడా శ్రీ రాధాని వెంకటరత్నం (ఎం. ఎల్. ఏ.) ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లాకేంద్ర గ్రంథాలయ సభ్యుడు శ్రీ కిలపాల సూర్యప్రకాశరావు అధ్యక్షత వహించారు. స్థానిక పంచాయతీ అధ్యక్షుల వందనసమర్పణతో సభ ముగిసింది.

## చిత్తూరులో కన్నన్ జయంతి

చిత్తూరు, సెప్టెంబరు 18: బి. ఎస్. కన్నన్ హైస్కూలు, సెకండరీ స్కూలులో నిన్నను కన్నన్ జయంతి ప్రార్థనలు, పూజ, వసుమహోత్సవం, మిఠాయిలు పంచిపెట్టడంతో వైభవంగా జరిగింది. సాయంకాలం స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. వి. వి. సుబ్బరాజు అధ్యక్షతను జరిగిన సభలో శ్రీ కె. వి. రాజగోపాలఅయ్యంగార్ ప్రసంగించారు. హెడ్‌మాస్టరు శ్రీ వి. పార్థసారథి స్వాగతం చెప్పారు. ఇంగ్లీషు, తెలుగు, హిందీ ఉపన్యాసాలలోను, చిత్రలేఖనంలోను గెలుపొందిన వారికి బహుమతులు పంచిపెట్టారు. (స్వ వి)

## ఒంగోలు లిఖితసమండలి

ఒంగోలు, సెప్టెంబరు 10: లిఖితప్రగ్రంథమండలి చతుర్థ వార్షికోత్సవాలు స్వామి శివశంకరుల అధ్యక్షతను జరిగాయి. శ్రీ పరాంకుశం శేషాచార్యుల వేద పఠనం శ్రీ వి. టి. శేషాచార్యుల దివ్యప్రార్థన చేశారు. శ్రీయుతులు రామాల సుబ్బరాయశాస్త్రి, సింగరాజు నాగభూషణరావు, రొంపిచర్ల పార్థసారథి అయ్యంగార్ వివిధాంశాలమీద ప్రసంగించారు. మండలి పక్షాన ప్రచురించిన "దీక్షాస్వీకృతి" నాటిక నుశ్రీ సింగరాజు నాగభూషణరావుకు కృతి స్వీకారసభ జరిగింది. బుద్ధభగవానుని చరిత్ర ఆధారంగా శ్రీ డి. వి. ఎ. ఆచార్య దీని నిరచించారు. శ్రీ బృందావనం రంగాచార్యులు గ్రంథ పరిచయం చేశారు.

శ్రీయుతులు గంజాం రాఘవాచార్యులు, శ్రీ నారాయణాచార్యులు సంస్థ అభివృద్ధి ఆవశ్యకతను వివరించారు. కొత్త సంవత్సరానికి కార్యవర్గంగా శ్రీయుతులు గంజాం రాఘవాచార్యులు (అధ్యక్షులు) నారాయణం కేశవాచార్యులు, చక్రవర్తుల వరసింహాచార్యులు (ఉపాధ్యక్షులు) డి. వి. ఏ. ఆచార్య (కార్యదర్శి) పండితి పరాశరం వెంకట కృష్ణమాచార్యులు, పండితిబ్బరాదవన రంగాచార్యులు (సహాయకార్యదర్శులు) ఎన్నికైనారు.

## బాపట్ల స్త్రీ హితైషిణీ మండలి కార్యవర్గం

బాపట్లలోని స్త్రీ హితైషిణీ మండలికి ఈ దిగువ కార్యవర్గంను యిటీవల ఎన్నుకున్నారు:

(శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మ (అధ్యక్షురాలు), శ్రీమతి శివనగవపు అలివేలమ్మ (ఉపాధ్యక్షురాలు), శ్రీమతి మల్లాని వెంకట సుబ్బమ్మ (కార్యదర్శిని), శ్రీమతి కొమరాజు వెంకటలక్ష్మమ్మ, శ్రీమతి కోనా విజయలక్ష్మి (సహాయ కార్యదర్శులు) కార్యవర్గ సభ్యురాండ్రు: పర్వ శ్రీమతి కోనా సుభద్రమ్మ, కొమరవోలు అదిలక్ష్మమ్మ, బొలిశెట్టి శాంతివతమ్మ, యస్. యల్. సుందరమ్మ, జి. రాజ్యలక్ష్మి, బొప్పూడి శకుంతల.

## శ్రీ కళా సుబ్బారావు మృతి

నరసాపురం, సెప్టెంబరు 15: స్థానిక ప్రముఖ న్యాయవాది శ్రీ కళా సుబ్బారావు నిన్న మృతి చెందారు. వయస్సు 70. ఇద్దరుకుమారులు, ఇద్దరుకుమార్తెలు వున్నారు.

# పోలీసుల వేషంలో కరెన్సీనోట్ల మోసం

## పిడతలగుడిపాడులో విచిత్ర సంఘటన

## కారు డ్రైవర్ అరెస్టు: వంచకుల పరారీ

(స్వకీయ విలేఖరి)

ఒంగోలు, సెప్టెంబరు 18: పిడతల గుడిపాడు పంచాయతీ అధ్యక్షుడు ముత్యాలరెడ్డి అనే వారికి హెచ్చు మొత్తం దొంగ కరెన్సీనోట్లు ఇవ్వగలమని చెప్పి 4000 రూ॥ల మంచి కరెన్సీ నోట్లు తీసుకొని మోసం చేయడానికి ఈ నెల 16 వ తేదీన ఆరుగురు ప్రయత్నించారు. ఈ జట్టు వాగ్దానం చేసిన కరెన్సీ నోట్లు ఇవ్వకుండా, కారులో వెళ్ళిపోతూవుండగా, ముత్యాల రెడ్డి గభాలున కారు టాపు మీదకు దూకి సహాయంకోసం బిగ్గరగా కేకలు పెట్టాడు.

అంతిలో ఆప్రాంతాన్ని కాపలా కాస్తున్న ఇద్దరు ఒంగోలు పోలీసులు గొడ్డుబిరాదకు రావడాన్ని చూచి, ఆ జట్టు కారును ఆపి, వారిపోయారు. వెంటనే పోలీసులు అక్కడికి వచ్చి కారును, డ్రయివరును తమవశం చేసుకొన్నారు.

మోసం చేయడానికి ప్రయత్నించిన వారిలో ఇద్దరు పోలీసుగుర్తులలో వున్నారట. ఒంగోలు పోలీసులు దీనిని దర్యాప్తు చేస్తున్నారు.

# సూరంపల్లి దొమ్మిలో కమ్యూనిస్టుల పాత్ర

## కృష్ణాజిల్లా కాంగ్రెసునాయకుల ప్రకటన

విజయవాడ, సెప్టెంబరు 15: గన్నవరం తాలూకా సూరంపల్లిలో ఇటీవల జరిగిన ఘోర గుర్తుటనలనుగూర్చి విచారణ చేయడానికి ఆ గ్రామం వెళ్ళి గ్రామస్థులను విచారించిన శ్రీయుతులు గుగ్గిళ్ల బలరామకృష్ణయ్య, (యం. పి.,) కొత్తా రాజారావు, (యం. ఎల్. సి.) చెన్నుపాటి రామకోటయ్య, [కృష్ణాజిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి] కిలపాల సూర్య ప్రకాశరావు [ప్రెసిడెంటు కృష్ణా జిల్లా హరిజన సేవక సంఘం] శ్రీమతి డా॥ కె. అచ్చమాంబ, (యం. పి.) సంయుక్త ప్రకటన చేస్తూ అక్కడి సంఘటనలను గురించి ఇలా జేశారు:

"మేము నేరుగా సంఘటన జరిగిన చెరువు వద్దకు వెళ్ళాము మేము వెళ్ళేసరికి చెరువు ప్రాంతములో వున్న కొందరు గ్రామస్థులు మమ్మల్నిచూచి మావద్దకు వచ్చివారు. మేము 10-వ తేదీన యిచ్చట ఏమిజరిగినదని వారిని సూటిగా ప్రశ్నించితిమి. వారు తాము కండ్లార చూచినది. ఈ రీతిగ చెప్పారు.

"ఆ ఉదయం రమారమి 10-12 గ్రామాలనుండి 8, 4 వందల మంది జనం కొన్ని ఎర్రజెండాలు, ఎక్కువమంది చేతులలో లాఠీలుధరించి స్థానిక కమ్యూనిస్టు నాయకుని ఇంటివద్దనుండి ఊరేగింపుగా నినాదాలు యిస్తూ గ్రామములో అన్నివీధులు ఊరేగిరి. బాపయ్య శివయ్య, నరసిరాలను ఉరితీసామని చెరువుకట్ట తెగగొట్టుటకు పట్టుచున్నామని బాపయ్య బగ్గరాలకు మద్దతు యిచ్చే మగవాళ్లుంటే రావలసిందని, పాలికేకలు వేస్తూ ఊరేగింపు చెరువు వైపుకు సాగిపోయినది. ఆ నినాదాలు విని జనాభానుచూచి గ్రామస్థులందరు వణికిపోయారి. ఏ రాత్రివేళనో కట్ట తెగగొడతారనే భయంతో బాపయ్య, శివయ్య, పోరదులు చిన్న పాకలు వేసుకొని కట్టవద్ద రాత్రిపగలు కాపలా వుంటున్నారు. ఊరేగుతూవచ్చిన గుంపు వారి పాకలవైపుకు చేరినది. రావడం ధర్మగా అన్నారు. అని అనడంతోనే వారిపై పడి కొట్టడం ప్రారంభించినారు. మేము చూచి భయపడి పారిపోతూ వుండగా తుపాకిమోతలు వినబడినవి. తిరువారి మూర్గగు చిలిపోయినట్లు మాకు తెలిసింది."

ఆ పిదప మేమందరము యీ సంఘటనయొక్క న్యాయా న్యాయములు అర్థముచేసుకొనుటకు చెరువు పరిస్థితిని పరిశీలించితిమి. ఇది చాలా కొలమునుండి పొగుకు ఉపయోగపడుచున్న పదిఎకరములు ఎబదియేడు సెంట్ల విస్తీర్ణముగల పర్కాగు చెరువు. దీనిక్రింద బాపయ్య సోదరులు నలుగురకు చెందిన కు. 88-68 లు భూమి పొగు అవుచున్నది. ఇది మామూలు పల్లము [ఆధరైజడ్ వెట్] దీనికి వీరు చెల్లించుమితము నీటి తీరువ రు. 189-80 న. పై. లు. ఈ భూమిగుండా అదనపు పొగు సుమారు య. 60 లేక 70 యకరములు గలగు. వర్షములు ఎక్కువగా వుంటే యీ అదనపుపొగు అవుతుంది. చెరువు పరిస్థితిని పరిశీలించినచో లోతటునీరు నిలిచేభాగం 6.7 ఎకరాలకు మించినట్లు కనుపించదు. దాదాపుగా యిందులో 5 ఎకరములు ఆక్రమణదారులు 8 సంవత్సరములనుండి పొగుచేయకుండా ఈ సంవత్సరము మాత్రమే నాటు వేసినారు. బాపయ్య సోదరులు 8 సంవత్సరములక్రితం యిది పర్కాగు చెరువుయనియు యిది ఆక్రమిస్తే మా వరిపొగుకు నీటి ఆధారం పోతుందని సూ॥ జి పీడు మున్సబు కోర్టులో దావా వేసినట్లున్నారు. చెరువు లోతట్టు పొగుచేసే వారి పొగుజోలికి బాపయ్య సోదరులు వెళ్ళకుండునట్లు పొగుచేసినవారు చెరువుకట్ట జోలికిగాని, తూములజోలికిగాని వెళ్ళకుండునట్లున్నూ, ఉభయులకు యింజక్షన్ యిచ్చినారు.

ఈ సంవత్సరము నాట్లకు ముందు తహసీల్ దారు చెరువు లోతట్టు పొగుచేయు వద్దని దండోరా వేయించినట్లున్నూ, దానిని లక్ష్యపెట్టకుండా కమ్యూనిస్టుల ప్రోద్బలంతో పొగు చేసినట్లు తెలియుచున్నది. చాల చిన్నదిగా వుండి చిన్న లోతటు కలిగి చాలా తక్కువనీరు చేయుటకే వసతిగల యీ చెరువులోని నీరు విమాత్రము బయటికి పోయినను దాని ఆయకట్టుకు తీరని నష్టము. నీరు నిల్వగాగల ఎరియా అంతా ఆక్రమణదారులు వరినాట్లు వేసియున్నారు. ఈ చెరువులో నిల్వయున్న నీరువల్ల తమ వరినాటు మునిగిపోవుచున్నదని, అందువలన యీ చెరువులో నీరు, పొగులోకి పోకుండా సంరక్షిస్తూన్న కట్టను తెగగొట్టవలెనని కమ్యూనిస్టులు ఖర్చుచేసినట్లు, దాని ఫలితంగానే పై సంఘటన జరిగిట్టు తెలియవచ్చింది.

"ఈ జరిగిన కథనంతియు సమగ్రముగా విచారించగా కోర్టులో ఈ తగాదా వున్నప్పటికి అమాయకులైన పొగు చేసినవారికి పొయం చేస్తాను నే నెపముతో కమ్యూనిస్టులు తమ పార్టీని బలపరచుకొనుటకు రైతులకు, పొగు చేసినవారికి మధ్య ఘర్షణలు పెంచిరి. ఈ నీటి తగాయిదా కోర్టులో ఉన్నందువల్ల 8 సంవత్సరములనుండి పొగు చేయకుండా వున్న ఆక్రమణ దారులను కమ్యూనిస్టులు రెచ్చగొట్టి ఈ సంవత్సరము పొగు చేయుటకు ప్రయత్నించారు. ఈ విధముగా తమ పార్టీ బలపరచుకొనే నిమిత్తం ఎన్నికలు సమీపిస్తున్నందువలన ఈ తగాదాను పృష్ఠించినట్లు స్పష్టముగా తెలియుచున్నది.

ఈ సంఘటన అనంతరము వివిధ గ్రామాల కమ్యూనిస్టుల గుంపు గ్రామంలో భీతాహమును కలిగించి, వారిని, వీరిని చంపుతామని చేర్లుపెట్టి, కేకలు వేస్తూ హంగామా చేసినట్లు యిప్పటికీ భయభీతితోవున్న గ్రామస్థులు మాకు తెలియజెప్పిరి. కమ్యూనిస్టులు వివిధ గ్రామములనుండి గుంపులు గుంపులుగా ఒక్క గ్రామముపైబడి దాడి జరుగుటకు పూనుకొన్నందున ఈ దుర్ఘటనం జరుగుటకు గ్రామస్థులు యిప్పటికి తల్లడిల్లుచుండుట చూచి తక్షణమే ప్రభుత్వము భయభీతులతో లగించుటకు మరెట్టి ప్రమాదము జరుగకుండా తక్షణం భీతావహమై ఉన్న గ్రామములు పోలీసు అవుట్ పోస్టును ఏర్పాటు చేయుట చాలా అవసరమని మేము భావిస్తున్నాము. తగు రక్షణ కల్పించి నిష్పాక్షికమైన విచారణను గ్రామములో జరిపించినయెడల యథార్థములను వివరించుటకు గ్రామస్థులు అనేకమంది సిద్ధముగా వున్నారు.

"గ్రామములో శాంతియుతముగా జీవించే ప్రజలమధ్య చిన్న చిన్న పోరులను సమరస భావంతోను కోర్టుల ద్వారా పరిష్కరించ వీలువున్నప్పటికి కమ్యూనిస్టులు తమ పార్టీ ప్రాధాన్యము కొరకు వానిని పెంచి అమాయకులైన ప్రజలను వారి క్షేమము అనే నెపముతో పెడదారిపెట్టి ప్రజా జీవిత శాంతిని భంగపరచు సంఘటనలు సృష్టించుటను గురించి మేము చాలా విచారించుచూ యీ విషయాన్ని ప్రజలు తప్పక గ్రహించవలసినదిగాను, ప్రభుత్వముకూడ యీ కమ్యూనిస్టుల ప్రజాశాంతి భంగకరమగు యీ విపరీత ధోరణిని గురించి తగుచర్య తక్షణం తీసుకొని శాంతి భద్రతలను కాపాడవలసినదిగా కోరుచున్నాము"

## శ్రీ వెంకటేశ్వరునికి రత్న కిరీటం, వజ్రకర్ణపత్రం

తిరుపతి, సెప్టెంబరు 18: శ్రీ వెంకటేశ్వరస్వామివారి రత్నకిరీటంలోని రత్నాలను తిరిగి అమర్చడానికి, వజ్రకర్ణపత్రంలో మార్పులకు అంచనాలు తయారు చేయించాలని తిరుపతి దేవస్థానంధర్మకర్తలసంఘంవారు తమనిర్వాహకోద్యోగి శ్రీ అన్నారావును కోరారు. (స్వ. వి.)

'ఇట్టి కొంటె బాలుని చక్కగా పోషించాలంటే, మీకు చేతినిండా పని వుండాలి...అనగా అతనిని మీరు పరిశుభ్రంగాను, పొగుగాను వుంచుటకు మళ్లీ మళ్లీ బట్టలుతుకుతుంటాలి.'
ఇంకా వయం, వన్‌లైట్ వన్ను కాపాడుతున్నది. దాని సమృద్ధయిన మరగ అతని బట్టలను బాగా శుభ్రపరుస్తుంది, మళ్లీ మళ్లీ పుతుకుటలో ఏమాత్రమూ శ్రమ లేదు. శుద్ధమైన పబ్బు లక్షణం అదే.

న్యూ ఢిల్లీ యండు రగన్ ఎంగ్ మార్కెట్‌లోగం ప్లేట్ 54 యందున్న శ్రీమతి. కమలం వార్వాని ఇలా చెప్పుచున్నది.
'బట్టలుతుకుటకు వన్‌లైట్ వంటి పబ్బు మరేదీ లేదు.'

వన్‌లైట్
మీ బట్టలకు వరప్రసాదం!
హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి)
8.31-X34 TL

'ఆస్ప్రో'
వేసుకోండి
ఒళ్లు నొప్పులనుండి
స్వస్థత పొందండి

విషజ్వరాలతో మరియు ఇతర ఒళ్లు నొప్పులతో బాధపడేవారు! 'ఆస్ప్రో' వేసుకోండి. నొప్పులు పోయినట్లు మీకు దాస్తాయి. మీకు అద్భుతముగా ఉపశమనము కలుగుతుంది. కాని కడుపునకు కలిగే మంటకొదిదనము. దీక్ష విస్తాణ ఉండదు.
'ఆస్ప్రో' నొప్పిని, తల నొప్పిని రొంప మరియు ఫ్లూఅను మరియు ఒళ్లు నొప్పులను పోగొట్టుతుంది.



చెందినే గుణము—
కలిగించే మందును వెనకా ముందూ చూడక వేసుకోండి!
'ఆస్ప్రో' చేకూర్చే ఆరోగ్యము పొందండి
హాయిగా - తాజాగా - హుషారుగా ఉండండి
AG.110 TL










Printed and Published for Nageswara Rao states (Private) Ltd., by S Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad: Phone: Madras 22244 & 21747 Hyderabad: 5703.